Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 205 విశాఖపట్నం, 28 మే 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పొరపాట్లకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, అధికారులందరూ సమాయత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతి అంశంపైనా క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని, సందేహాలుంటే శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 04వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియపై స్థానిక చిల్డ్రన్ ఎరీనాలో సోమవారం ఉదయం నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పలు అంశాలపై సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు విధానంలో అనుసరించాల్సిన విధివిధానాలపై మార్గనిర్దేశం చేశారు.

కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియను అందరూ చాలా సమర్ధవంతంగా నిర్వహించారని,



దాని ఫలితంగా జిల్లాలో గతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం నమోదయ్యిందని, ప్రతి ఒక్కరికీ ఈ వేదిక నుంచి అభినందనలు తెలుపుతున్నానని కలెక్టర్ ముందుగా పేర్కొన్నారు. అదే చొరవను కౌంటింగ్ ప్రక్రియలో కూడా చూపించి విజయవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. శిక్షణ దశలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని, సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు లెక్కింపు ప్రక్రియ గురించి, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అక్కడ అనుసరించే విధానాలు, సంప్రదాయాల గురించి సూక్ష్మంగా వివరించాలని చెప్పారు. ఎలాంటి ఘర్షణ

(మిగతా 2లో)

## జూన్ 1న ఇండియా కూటమి సమావేశం



**ఢిల్లీ:** కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఇండియా కూటమి అగ్రనేతలు జూన్ 1న ఢిల్లీలో సమావేశమవ్వనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో భాగంగా వారు భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారని సమాచారం.

పార్టీ నివేదికల ప్రకారం ఈ చర్చల్లో కాంగ్రెస్ అగ్రనేతలు, కూటమి నేతలు, ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తదితరులు పాల్గొనున్నారు. ఇండియా కూటమిలో భాగంగా ఆప్ ఢిల్లీ,

(మిగతా 2లో)

## మాజీ మంత్రి సీతాదేవి కన్నుమూత



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, విజయ డెయిరీ డైరెక్టర్ యెర్నేని సీతాదేవి తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్‌లో సోమవారం ఉదయం గుండెపోటుతో ఆమె కన్నుమూశారు. సీతాదేవి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కైకలూరు మండలం కోడూరు గ్రామం.. యెర్నేని సీతాదేవి ముదినేపల్లి నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985,1994లలో ముదినేపల్లి ఎంఎల్ఏగా పనిచేశారు. 1988లో ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. కాగా.. సీతాదేవి మృతిపట్ల పలువురు రాజకీయ

(మిగతా 2లో)

## తీవ్ర తుపానుగా 'రెమాల్'



**న్యూఢిల్లీ:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత తీవ్రంగా బలపడుతోంది. దీనికి రెమాల్ తీవ్ర తుపానుగా వాతావరణ శాఖ అధికారులు నామకరణం చేశారు. తీవ్ర తుఫానుగా బలపడిన 'రెమాల్' పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్‌లోని మంగ్లా పోర్టు సమీపంలోని ఖేపుపుర మధ్య ఆదివారం అర్ధరాత్రి సమయంలో తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటలకు 120-135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు రెమాల్ బంగ్లాదేశాన్ని తీరాన్ని తాకిందని, బెంగాల్ తీరాన్ని దాటే ప్రక్రియను ప్రారంభించిందని అక్కడి అధికారులు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12 నుండి ఒంటిగంట మధ్య తీరాన్ని దాటుతుందని, ఆ తర్వాత రెమాల్ తుఫాన్ బలహీనపడుతుందని తెలిపారు.

**కోల్‌కతా ఎయిర్‌పోర్టు విమాన సర్వీసులు రద్దు**

పశ్చిమబెంగాల్ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లక్ష మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టు అధికారులు విమాన సర్వీసులను రద్దు చేశారు. తుఫాన్ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో 8 లక్షల మందికి పైగా ప్రజలను అక్కడి అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను ప్రభావంతో ఒడిశా, బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో మంగళవారం వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**అల్లకల్లోలంగా సముద్రం**

అల్పపీడన ప్రభావంతో పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతంలోని సముద్రం మొత్తం అల్లకల్లోలంగా మారింది. అత్యధికంగా 135

(మిగతా 2లో)

## త్వరలో విశాఖ జిల్లా గ్రామాల పర్యటన: కమలానంద భారతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేవాలయ పరిరక్షణ ఉద్యమం లో భాగంగా ఇప్పటి వరకు 9వేల గ్రామాలు సందర్శించామని, త్వరలో విశాఖ జిల్లా లోని అన్ని గ్రామాలు పర్యటించి అక్కడి దేవాలయాల పరిరక్షణకు, అభివృద్ధికి సూచనలు అందిస్తామని, విజయవాడ భువనేశ్వరీ పీఠం 6వ పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వామి అన్నారు. ఆదివారం విశాఖ నగరంలోని శంకర మఠం లో వివిధ అర్చక పురోహిత సంఘాలు, దేవాలయం నిర్వహణ కమిటీలవారిని ఉద్దేశించి ఆయన అనుగ్రహ భాషణం చేశారు.

ఆంధ్ర రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా వారు దేవాలయాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. సంఘంలో ప్రతి వృత్తికి, కులానికి అనుసంధానించి దేవాలయ వ్యవస్థ నిర్మితమైందని, అనేక మందికి ఉపాధి కల్పించే ఏకైక వ్యవస్థ హిందూ దేవాలయలోనే ఉందని, ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారైనా గుడికి వెళ్ళాలని, ధార్మిక వ్యవస్థను అనేక రకాలుగా ప్రోత్సహించాలని ఆయన హితవు పలికారు.

వివిధ దేవాలయాల నిర్వాహకులు తమ సమస్యల్ని, సందేహాలను స్వామివారికి తెలిపి, పరిష్కారం తెలుసుకున్నారు.

అనంతరం శంకర మఠం కార్యదర్శి తల్లాప్రగడ అచ్యుత రామయ్య తో సహా 15 సంఘాల ప్రతినిధులు కమలానంద భారతి స్వామిని శాలువాలు, దండలతో సత్కరించారు. శంకర మఠం వేద విద్యార్థులు, భజనలు నేర్చుకుంటున్న బాల బాలికలు తమ విద్వత్తును ప్రదర్శించారు.

## కొండచరియలు విరిగిపడి 2000 మందికిపైగా సజీవ సమాధి



ప్రకృతి ప్రకోపానికి పపువా న్యూగినియా చిగురుటాకులా వణికిపోతోంది. కొండచరియలు విరిగిపడి 2 వేల మందికిపైగా సజీవ సమాధి అయ్యారని ఆ దేశ విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర పపువా న్యూగినియాలోని పర్వత ప్రాంతం ఎంగా రీజియన్‌లో భారీగా కొండచరి యలు విరిగిపడటంతో గ్రామానికి గ్రామం నేలమట్టమైంది. తొలుత ఈ సంఖ్య 600గా ఉంటుందని అంచనా వేసినా.. ప్రస్తుతం 2 వేల దాటేసింది. భారీగా నీటి ప్రవాహం, మట్టి కోతకు గురవడంతో సహాయకచర్యలకు ప్రమాదకరంగా మారింది.

భారీ వర్షాలు కారణంగా ఈ విపత్తు సంభవించింది. ఆ ప్రాంతంలో దాదాపు 4,000 మంది నివసిస్తుండగా.. సగం కంటే ఎక్కువ మంది చనిపోయారు. ప్రాణాలతో ఉన్నవారికి కట్టుబట్టలు తప్ప ఇంకేమీ మిగల్లేదు. ప్రజలకు జీవనాధారమైన తోటలు తుడిచి పెట్టుకుపోయాయి. తాగేందుకు నీళ్లు కూడా దొరకడం లేదు. శిథిలాల నుంచి ఎవరూ సజీవంగా బయటపడే అవకాశం లేదని అధికారులు తెలిపారు. శవాలను వెలికితీసేందుకు స్థానికులు పారలు, గడ్డపారలతో మట్టిని తవ్వుతున్నారు. ప్రధాన రహదారులు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది.

ప్రమాదం జరిగిన వెంటనే 100 మంది చనిపోయినట్టు ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. తర్వాత ఈ సంఖ్య 670కి చేరినట్టు తెలిపింది. కానీ, చివరకు మృతుల సంఖ్య భారీగా పెరిగింది.'కొండచరియలు విరిగిపడి 2000 మందికి పైగా ప్రజలు సజీవ సమాధి అయ్యారు.. భవనాలు, ఆహార తోటలు

(మిగతా 2లో)

## ఏపీలో గెలిచేదెవరు ? : కొణతాల

ఏపీలో ఈసారి జరిగిన ఎన్నికల్లో భారీ స్థాయిలో నమోదైన పోలింగ్ అన్ని పార్టీల్లోనూ ఆశలు రేపుతోంది. ముఖ్యంగా గత ఎన్నికలతో పోలిస్తే పెరిగిన పోలింగ్ శాతం ఎవరికి అనుకూలమన్న దానిపైనా రాజకీయ పార్టీలు లెక్కలేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీకి చెందిన మాజీ మంత్రి, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఇవాళ కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజుతో భేటీ అయిన కొణతాల ఏపీలో ఏ పార్టీ గెలవబోతోందో చెప్పేశారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో పాటు కూటమి నేతలు కూడా ఆశించిన విధంగానే రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కొణతాల రామకృష్ణ జోస్యం చెప్పారు. ఎన్నికలు జరిగిన తీరుపై అశోక్ గజపతిరాజుతో భేటీ అయి వివరాలు పంచుకున్న కొణతాల అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసారి చంద్రబాబు



అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పదంలో ఉరకలు వేస్తుందని కొణతాల తెలిపారు.

ఈసారి జరిగిన ఎన్నికల సమయంలో లోక్‌సత్తా పార్టీ సైతం ఎన్డీయే కూటమికి మద్దతు ప్రకటించిందని, అందుకు జయప్రకాశ్ నారాయణకు కృతజ్ఞతలు చెప్తున్నట్లు కొణతాల రామకృష్ణ తెలిపారు. అలాగే ఉద్యోగులు,

(మిగతా 2లో)

## మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి పిటిషన్‌పై తీర్పు రిజర్వ్




**అమరావతి:** మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిన్నెల్లి ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు.. తీర్పును మంగళవారానికి రిజర్వ్ చేసింది.

పోలింగ్ రోజున పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనను ఈసీ సీరియస్‌గా తీసుకుంది. వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసులు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో పిన్నెల్లి.. ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## రాహుల్ జీ.. రక్తపుటేర్లు కాదు.. గులకరాయి విసిరే ధైర్యం కూడా ఎవరికీ లేదు



**చందౌలీ:** ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ హయాంలో ప్రతీ జిల్లాలోనూ ఓ గూండా ఉండేవాడని.. ఇప్పుడు ఎక్కడైనా కనిపిస్తున్నాడా? అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. గూండాల్ని సీఎం యోగి ఆదిత్యనాథ్ తలకిందులుగా వేలాడదీశారన్నారు. చందౌలీలో భాజపా అభ్యర్థి మహేంద్రనాథ్ పాండే తరఫున అమిత్ షా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూపీని యోగి ఆదిత్యనాథ్ అభివృద్ధి పథంలో నడుపుతున్నారని కొనియాడారు.

"ఒకవైపు కరసేవకులపై కాల్పులు జరిపిన సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్.. మరోవైపు, రామమందిరం నిర్మించిన నరేంద్ర మోదీ.. ఎవరి వైపు ఉండాలో మీరే నిర్ణయించుకోండి. ఓవైపు ఎన్నికల్లో రూ.12లక్షల కోట్ల మోసాలు, కుంభకోణాలు, అవినీతికి పాల్పడిన దురహంకార కూటమి.. ఇంకోవైపు 23 ఏళ్లు సీఎంగా, పదేళ్లు ప్రధానిగా ఉన్నా 25 పైసలు కూడా అవినీతి ఆరోపణల్లేని మోదీ. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని మోదీ రద్దు చేశారు. ఈ ఆర్టికల్‌ను తొలగిస్తే అక్కడ రక్తపుటేర్లు పారతాయని రాహుల్ గాంధీ అప్పట్లో అన్నారు. రాహుల్ జీ.. ఇది భాజపా ప్రభుత్వం.. రక్తపుటేరులు మరిచిపోండి.. గులకరాయి విసిరే ధైర్యం కూడా ఎవరికీ లేదు" అన్నారు.

"కమలం గుర్తుపై ఉన్న బటన్ నొక్కి మహేంద్రనాథ్ పాండేకు వేసిన ఓటు నేరుగా మోదీకే వెళ్తుంది. పాకిస్థాన్ వద్ద అణుబాంబు ఉందని, పీవోకే కోసం అడగవద్దని కాంగ్రెస్

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

### పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

వాతావారణం చోటు చేసుకోకుండా ఆర్వోలు అప్రమత్తంగా ఉండాలని, సమయ స్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి పారదర్శక విధానంలో, పూర్తి స్థాయి పర్యవేక్షణలో జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అంశమూ వీడియో రికార్డింగ్ జరుగుతుందని, అలాగే సీసీ కెమెరాలు కూడా ఉంటాయని స్పష్టం చేశారు. ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు సమయంలో బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారని, ఏమైనా అనుకోని విధంగా సాంకేతిక సమస్యలు వస్తే కంగారు పడొద్దని వారి సహాయం తీసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు సమయంలో సంయమనం పాటించాలని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని చిన్నపాటి తప్పిదాలు కూడా జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను నిర్వహించాలన్నారు. 17సీ పార్ట్-1, 17సీ పార్ట్-2లో నిక్షిప్తమైన వివరాలను బేరీజు వేసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లను తీసుకురావడానికి వీలు లేదని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.

సదస్సులో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పలు అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓట్ల లెక్కింపులో అనుసరించాల్సిన విధానాలపై, పద్ధతులపై క్షుణ్ణంగా వివరించారు. కౌంటింగ్ హాలు నమూనా, అధికారుల బాధ్యతలు తదితర అంశాలను విడమరిచి చెప్పారు. నివేదికలు తయారీలో, ఫలితాల వెల్లడిలో అనుసరించాల్సిన పద్ధతులపై వివరించారు. ఈ క్రమంలో అధికారుల లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ మాట్లాడుతూ లెక్కింపు సమయంలో తలెత్తే సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### జూన్ 1న ఇండియా కూటమి సమావేశం

గోవా, గుజరాత్, హర్యానాల్లో కాంగ్రెస్‌తో సీట్ల భాగస్వామ్యంపై ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఆ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో రెండుచోట్ల కాంగ్రెస్‌కు పోటీగా బరిలోకి దిగింది.

లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని ఎదుర్కోవడానికి 28 మంది సభ్యులతో కూడిన ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ (ఇండియా కూటమి) గత ఏడాది జులైలో ఏర్పడింది. కాగా ఎన్డీఏ కూటమి కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారం కోసం ప్రయత్నిస్తోంది. ప్రధానిగా మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సొంతం చేసుకోవాలని మోదీ కృషి చేస్తున్నారు. కాగా దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభమయ్యాయి. ఆరు దశల్లో పోలింగ్ నిర్వహించారు. జూన్ 4న ఫలితాలు వెల్లడించనున్నారు.

### మాజీ మంత్రి సీతాదేవి కన్నుమూత

ప్రముఖులు, టీడీపీ నేతలు సంతాపం తెలిపారు.

**సీతాదేవి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన చంద్రబాబు..**

సీతాదేవి మృతిపట్ల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజాప్రతినిధిగా.. విద్యాశాఖ మంత్రిగా సీతాదేవి తనదైన ముద్రవేశారంటూ చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

**రాజకీయ నేపథ్యం..**

యెర్నేని సీతాదేవి కుటుంబం ముందు నుంచి రాజకీయ నేపథ్యం ఉన్నదే.. సీతాదేవి భర్త నాగేంద్రనాథ్ (చిట్టిబాబు) ఆంధ్రప్రదేశ్ రైతాంగ సమాఖ్య, కొల్లేరు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా, కృష్ణా, గోదావరి, పెన్నార్ డెల్టా డ్రెయినేజీ బోర్డు సభ్యుడిగా గతంలో పని చేశారు. నాగేంద్రనాథ్ ఏడాదే క్రితం కన్నుమూశారు. నాగేంద్రనాథ్ సోదరుడు దివంగత యెర్నేని రాజారామచందర్ రెండు పర్యాయాలు కైకలూరు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ సీతాదేవి నాగేంద్రనాథ్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

### తీవ్ర తుపానుగా 'రెమాల్'

కిలోమీటర్ల వేగంతో గాలుల తీవ్రత నమోదయ్యే అవకాశం ఉంది. ఉత్తర ఒడిశా, వెస్ట్ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలను ఇప్పటికే వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. మత్యకారులు, జాలర్లు వేటకు వెళ్లవద్దని ప్రమాద హెచ్చరికలు కూడా జారీ చేసింది. 27వ తేదీ వరకు సముద్రంలో వేట నిషిద్ధం అని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ మీదుగా ఆవర్తనం కొనసాగుతోందని తెలిపారు. దీంతో పాటు కేరళ పరిసర ప్రాంతాలపై కూడా మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇది పశ్చిమ దిశ నుంచి ఆంధ్రప్రదేశ్ వైపుగా గాలులు వీస్తున్నట్లు వివరించారు. ఈ ఉపరితల ఆవర్తనంతో ఏపి లో పలుచోట్ల చెదురుమదురు వర్షాలు కురుస్తాయని చెప్పారు. అలాగే ఒకటి రెండు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

### కొండచరియలు విరిగిపడి 2000 మందికి పైగా సజీవ సమాధి

తుడిచిపెట్టుకుపోయాయి.. దేశ ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావం చూపింది' అని పపువా న్యూగినియా నేషనల్ డిజాస్టర్ సెంటర్ డైరెక్టర్ లుసేటే లాసో మనా తెలిపారు.

పరిస్థితి ఇంకా దారుణంగానే ఉందని, కొండ చరియలు ఇంకా విరిగి పడుతూనే ఉన్నాయి.. దీని వల్ల రెస్క్యూ టీమ్‌లు, ప్రాణాలతో బయటపడిన వారికి ప్రమాదకం పొంచి ఉంది.. విపత్తు నిర్వహణ బృందం నిర్వహించిన పరిశీలన ప్రకారం నష్టాలు విస్తృతంగా ఉన్నాయి.. ఈ విషయంలో తక్షణం అందరి సహకారం అవసరమని నిర్ధారించాం' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొండచరియలు విరిగిపడి 150కిపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

## మధు కుటుంబానికి అండగా నిలబడతాం... విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉత్తరాంధ్ర విక్టరీ వెంకటేష్ అభిమాన సంఘం మాజీ అధ్యక్షులు గుమ్మడి మధు కుటుంబానికి అండగా నిలబడతామని విక్టరీ వెంకటేష్ ఫాన్స్ అభిమాలు సంఘ సభ్యులు భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా గుమ్మడి మధు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక అవసరాల నిమిత్తం 40 వేల రూపాయలను గుమ్మడి మధు భార్య కళ్యాణి, తనయుడు మనోజ్‌లకు విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గుమ్మడి మధు తమ సభ్యుడిగా అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.

ఆయన మరణం తమ అభిమాన సంఘానికి తీరని లోటని అభివర్ణించారు.

తమ సంఘం దగ్గుపాటి హీరోలు వెంకటేష్ ,రానా , నిర్మాత సురేష్ బాబు తదితరుల పిలుపుమేరకు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు తో పాటు ప్రతి సభ్యుడికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించే దిశగా సమిష్టి కృషి జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ అధ్యక్షులు ఆర్జి శంకర్రావు , జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, సిటీ వైస్ ప్రెసిడెంట్ జై గణేష్, సెక్రటరీ హెయిర్ స్టైల్ శ్రీను, మాడుగుల జూనియర్ వెంకటేష్,విక్టరీ సతీష్, శ్రీను మొల్లి మరికొంతమంది అభిమానులు పాల్గొన్నారు.

## రాంజ్యాంగ హక్కు ప్రకారం దళితుల భూములను పరిక్షించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రలో బయటి వ్యక్తుల ద్వారా దళితుల డి ఫారమ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఆక్రమించడం లాంటి అక్రమాలు ,భూ కుంభకోణంపై విచారణ జరిపి భూములు కాపాడాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కు, మరియు రాష్ట్ర గవర్నర్ కు ఉత్తరాంధ్ర అధ్యయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ విసి, యుపిఎస్సి పూర్వ ఛైర్మన్ ఆచార్య కె యస్.చలం మెమోరాండం పంపించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

షెడ్యూల్డ్ కులాలు మరియు ఇతర బలహీన వర్గాల అసైన్డ్( డి ఫారం పట్టా) భూములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారుల ప్రమేయంతో కబ్జా చేయడంలో తీవ్రమైన భూ కుంభకోణం జరిగిందని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాము. దళితుల భూములను కొనుగోలు చేయడంలో మంత్రులు, అధికారులు తదితరుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు, ప్రత్యారోపణలకు తావివ్వడం మా ఉద్దేశం కానప్పటికీ, అనుమానాస్పద విధానాల ద్వారా ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలని కోరుతున్నాము.

వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్‌లో దళితుల భూముల అమ్మకాలను చట్టబద్ధం చేసే ప్రక్రియ మొత్తం ఎన్నికలకు ముందు జరిగింది. ఇప్పుడు ఈ ప్రాంతంలో ఎన్నికలు ముగిసిన తర్వాత రికార్డుల్లో నమోదు చేయడం, రిజిస్ట్రేషన్లు చేయబడుతున్నాయి. బ్రిటీష్ ఇండియా కాలంలో జమీందారీ వ్యవస్థ ఉత్తరాంధ్రలో మాత్రమే ఉందని , 1948లో దాని రద్దు చేసిన తర్వాత మిగులు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు క్రమబద్ధమైన పరిష్కారం కనిపించలేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం.

ఈ ప్రాంతంలోని దళితులు 2008 నాటికి దాదాపు 8000 ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. వాటిని బయటి వ్యక్తులు స్వాధీనం చేసుకున్నారు. దీనిని అరికట్టాలి, దళితులు , ఇతర పేదలకు ఎన్ సిఎస్ సి వంటి ఏజెన్సీ ద్వారా రక్షణ కల్పించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

లబ్దిదారునికి ఒకసారి ఇచ్చిన భూములను దళితేతరులకు విక్రయించరాదని, అమ్మడమే చట్టవిరుద్ధమని చట్టం, రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయి. కాబట్టి దళితుల భూములను అమ్మడం, కొనడం అనే సమస్య తలెత్తకూడదు. నిరుపేద దళితులకు బంజర్ భూముల పంపిణీ, భూమి కొనుగోలు పథకం మొదలైన ఉదాత్తమైన లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, జాతీయ కమిషన్‌కు కూడా తెలియజేయకుండా అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈ నిబంధనను సడలించినట్లు కనిపిస్తోంది. నిరుపేద దళితుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం 'ల్యాండ్ బ్యాంక్' పథకం పేరుతో ఒక విధానాన్ని రూపొందించింది.

దళితుల కోసం ఇతరుల నుండి భూములను కొనుగోలు చేయండి, వీలైనప్పుడల్లా పేద దళితులకు అలాంటి భూములను పంపిణీ చేయండి. భూమి యాజమాన్యం దళితులకు గుర్తింపు, ఆత్మగౌరవం మరియు ఆర్థికాభివృద్ధిని అందిస్తుంది .కాబట్టి ఎస్ సి పి వంటి పథకాన్ని ప్రాధాన్యతగా గుర్తించండి. ఇది ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేయనట్లు కనిపిస్తోంది. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లోని పాత విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం తదితర జిల్లాల్లోని పేద దళితులకు న్యాయం చేయాలని మేము కమిషన్‌ను కోరుతున్నాము.

మా ప్రధానమైన డిమాండ్లు

1. డి ఫారం పట్టా కొనుగోలు మరియు అమ్మకాల ఆరోపణలను వెంటనే పరిశీలించడానికి మరియు లావాదేవీలను చట్టవిరుద్ధంగా నిలిపివేయడానికి ఒక కమిషన్‌ను నియమించండి.

2. అక్రమ యజమానుల నుండి భూములను కొనుగోలు చేయడం ద్వారా భూములను యజమానులకు పునరుద్ధరించండి . ఎన్సిఎస్ సి లో ఆర్టికల్ 338(5)లో భాగంగా భూములను కొనుగోలు చేయడానికి ఉత్తరాంధ్రలో ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయండి.

3. మీ అధికారుల బృందాన్ని తనిఖీకి పంపండి. మోసపూరిత వ్యవహారాలకు సంబంధించిన కేసులను నమోదుచేయండి .

అవగాహన లేని పేద దళితుల ద్వారా అటువంటి విక్రయాలను చట్టబద్ధం చేసే ప్రభుత్వ విధానాన్ని తిరస్కరించడానికి చట్టపరమైన చర్యలను ప్రారంభించమని ఆచార్య చలం విజ్ఞప్తి చేశారు.

## కొండ కొప్పాక జెడ్.పి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బాల్య స్నేహితులు అందరు ఒక్క చోట కలిసి వారి బాల్యాన్ని గత స్మృతులను పంచుకుంటే ఆ ఆనందానికి అవధులు వుంటాయా.

అలాంటి ఆనందాన్ని సంతోషాన్ని తమ మిత్ర బృందానికి అందజేయాలని ఆ బృందం లోని కొందరు నడుము కట్టి అందరినీ కలుపుకొని తమ గురువుల ఆశీస్సులు అందుకున్నారు ఆ బాల్య మిత్రులుమండలం లోని కొండకొప్పాక గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2008..2009 సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.ఈసమ్మేళనానికి సి.హెచ్ పవన్,వెంకటేష్ ,హరి,మహేష్ లు కలసి తమ స్నేహితులందరిని ఆది వారం తమ పాఠశాల కు చేరే విధంగా ఒక పండుగ వాతావరణం కల్పించారు.ఉదయాన్నే అక్కడకు చేరిన మిత్రులు ఒకరిని ఒకరు ఆత్మీయం గా పలకరించుకొని ఆలింగనాలూ, కరచానాలతో దగ్గరయ్యారు.ఎవరు ఎక్కడ ప్రస్తుతం వారు ఏమిచేస్తున్నారో తెలుసుకున్నారు. స్నేహితుల జీవిత గమనంలో మంచి ఉన్నతి సాధించిన వారికి అభినందనలు తెలిపారు. బాల్య స్మృతులు నెమరువేసుకొని ఆట పాటల మధ్య రోజంతా వారు మరల పిల్లలయ్యారు. అనంతరం ఈరోజు కోసం ప్రత్యేకంగా ఆహ్వానించిన తమ గురువులను వేదికపైకి పిలిచి ఆ గురువుల శిక్షణలో వారు పొందిన అనుభవాలను ఉపాధ్యాయులదించిన విద్యాబుద్ధులు గురించి మాట్లాడి గురువులకు ఘన సత్కారం చేశారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థులు నేడు ఉన్నత స్థితుల్లో ఉండడం తమకు ఎంతో గర్వకారణం అని అదే మాకు సంతోషకరమైన విషయం అని అన్నారు.

అనంతరం వారి స్నేహ బృందంలో సమస్యల్లో ఉన్న వారికి తాము తమ పరిధి మేరకు అండగా ఉంటామన్నారు.

కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. కార్యక్రమానంతరం చమర్చిన కళ్ళతో ఉదయం నుండి వారు పొందిన అనుభూతులను తలచుకుంటూ ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. ప్రతి ఏడాది కలవాలని నిర్ణయించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో రాజేశ్వరి ఉమా,దేవి, రామలక్ష్మి , ఉపాధ్యాయులు , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు కాలు విరిగిన యువకుడికి గ్రామ యువత ఆర్థిక సహాయం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలం లోని కొప్పాక గ్రామం లో వున్న వి.శ్రీను అనే యువకుడు ఈ మధ్య ప్రమాద వశాత్తు కాలు విరిగి ఇంటికే పరిమిత మయ్యాడు. ఆ కాలికి శస్త్ర చికిత్స అవసరమైంది. ఈ సంగతి తెలిసిన కొప్పాక గ్రామం లో వున్న హెల్పింగ్ హాండ్స్, కొప్పాక ప్రీమియర్ లీగ్ మేనేజ్మెంట్ ప్లేయర్స్, కొప్పాక యూత్ వంటి సంఘాల యువకులు అంతా ఒక్కటై ఎవరికి తోచినంత వారు ఆర్థిక సాయం చేయగా. వారి అందరి ఆర్థిక సహాయం కలిపి 54, 831రూ అయ్యింది. ఆ సొమ్మును శ్రీను శస్త్ర చికిత్స నిమిత్తం అతనికి యువకులు అందజేసి వారి ఉదారత చాటుకున్నారు.



గ్రామమంతా ఒకే కుటుంబం అని తలచిన ఆ యువకుల మంచి మనస్సుకు,వారి చేస్తున్న మంచి పనులకు గ్రామస్తులు అభినందనలు అందజేశారు.

### పంచాంగం

మంగళవారం 28-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. పంచమి ప. 03.04 |
| నక్షత్రం | : ఉత్తరాషాడ ఉ. 09.47 |
| వర్జ్యం | : ప. 01.36 ల 03.08 |



మండ సుధారాణి గారు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత, సంగీత సుధానిధి, ని ఈ రోజు సాయంత్రం శ్రీ శంకర మఠం ద్వారక నగర్ విశాఖ పట్నంలో సంగీత సుధానిధి వంకాయల వెంకట రమణమూర్తి సన్మానించారు.
విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

### వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సీతానగరం మండలం కేంద్రం, పెదభోగిలి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్లు లెంక లక్ష్మి భర్త అయిన దివంగత లెంక రాము ఇటీవల అనారోగ్య కారణంగా పరమపదించగా ఆ విశయం స్థానిక వైసీపీ నాయకులు ద్వారా తెలుసుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు గత వారం రోజులుగా ఆధ్యాత్మిక పర్యటనలు పూర్తి చేసుకుని నేడు పార్వతీపురం చేరుకున్న మరుక్షణమే సీతానగరం విచ్చేసి మాజీ సర్పంచ్ లక్ష్మి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన ఘటనకు చింతిస్తూ వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, సీనియర్ నాయకులు ఆర్వీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు వెంట ఉన్నారు.

### ఇలా చేస్తే కౌంటింగ్ హాళ్లలో గందరగోళం నెలకొంటుంది: మాజీ జేడీ లక్ష్మీనారాయణ

ఏపీలో మే 13న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరగ్గా, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీనారాయణ ఆసక్తికర ట్వీట్ చేశారు.

ఏపీలో ప్రధాన రాజకీయ పక్షాలు స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల రూపంలో తమ పార్టీ కార్యకర్తలను కౌంటింగ్ హాల్లోకి పంపించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.

ఏదో ఆషామాషీగా ఎన్నికల్లో నిలబడిన స్వతంత్ర అభ్యర్థులను గుర్తించి, వారి తరఫున తమ మనుషులను పంపించేలా ప్రధాన పార్టీలు ఎత్తుగడలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోందని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఇలా చేస్తే కౌంటింగ్ హాళ్లలో గందరగోళం నెలకొనే ప్రమాదం ఉందని, ఇబ్బందికర వాతావరణం నెలకొంటుందని అభిప్రాయపడ్డారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

(మొదటి పేజీ తరువాయిలు)

### ఏపీలో గెలిచేదెవరు ? : కొణతాల

నిరుద్యోగులు, మేధావులు, రాష్ట్ర ప్రజలంతా తమ వెంటే ఉన్నారని తమ గెలుపును ఎవ్వరూ ఆపలేరని కొణతాల వ్యాఖ్యానించారు. సీనియర్ రాజకీయ నాయకుడైన కొణతాల ఈసారి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా అనకాపల్లి అసెంబ్లీ సీటులో బరిలోకి దిగారు. జనసేన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సీట్లలో ఇది కూడా ఒకటి. అలాగే కొణతాల గెలిచి, ఎన్డీయే అధికారంలోకి వస్తే చంద్రబాబు కేబినెట్ లో ఆయనకు మంత్రి పదవి కచ్చితంగా దక్కుతుందన్న అంచనాలున్నాయి.

### రాహుల్ జీ.. రక్తపుటేర్లు కాదు.. గులకరాయి విసిరే ధైర్యం కూడా ఎవరికీ లేదు

అంటోంది. రాహుల్ బాబా.. మీకు ఈ దేశం గురించి తెలియదు. చందౌలి ప్రజలు లేదా భాజపా శ్రేణులు అణుబాంబులకు భయపడరు. ఆరు దశల పోలింగ్ ముగిసింది. నా దగ్గర ఉన్న ఐదు విడతల డేటా ప్రకారం.. మోదీజీ 310 సీట్లు ఇప్పటికే గెలుచుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నారు. ఆరు, ఏడో దశలో మీరు 400 సీట్లు దాటేలా సహకరించి మోదీని మూడోసారి ప్రధానిని చేయాలి" అని ప్రజలకు అమిత్ షా విజ్ఞప్తి చేశారు.

విశాఖ సమాచారమ్
మంగళవారం 28-05-2024

# కామాఖ్యదేవి ఆలయం

హిందువులు పార్వతీ దేవిని ఆరాధించే దేవాలయాలలో కొన్ని స్థలాలను శక్తిపీఠాలు అంటారు.

మన దేశంలో అత్యంత శక్తిమంతమైన అష్టాదశ శక్తి పీఠాల్లో అసోంలో కొలువై ఉన్న కామాఖ్యాదేవి క్షేత్రం ఒకటి.

**పురాణ గాథ**

దక్షప్రజాపతి పరమేశ్వరుణ్ని ఆహ్వానించకుండా యాగం చేస్తాడు, వచ్చిన కూతురిని అవమానిస్తాడు. సహించలేని ఆమె యజ్ఞ గుండంలో దూకి అగ్నికి ఆహుత్కె పోతుంది. ఆగ్రహోదగ్రుడైన పరమేశ్వరుడు వీరభద్రుణ్ని సృష్టించి యాగాన్ని భగ్నం చేయిస్తాడు. విరాగిలా మారి భార్య మృతదేహాన్ని భుజాన వేసుకొని తిరుగుతుంటాడు. ఈశ్వరుడు తన కర్తవ్యాన్ని మరచి బాధతో అలా తిరుగుతుండటం వల్ల సృష్టి లయ తప్పుతుందని భావించిన శ్రీమహావిష్ణువు సతీదేవి దేహాన్ని సుదర్శన చక్రంతో ఖండిస్తాడు. ఆ ముక్కలన్నీ వివిధ ప్రాంతాల్లో చెల్లాచెదురుగా పడతాయి. అమ్మవారి యోని భాగం గౌహతి వద్ద నీలాచలంపై పడటంతో ఆ పర్వతం నీలంగా మారిందంటారు.

ఈ ప్రాంతంలోనే కామాఖ్యదేవి కొలువై ఉంటుందని ప్రతీతి.

కామాఖ్య దేవాలయం శివుడు, సతీదేవిల శృంగారభరితమైన ప్రదేశమని , శివుడు ఇక్కడ అమ్మవారితో కామకేళిలో తేలియాడుతూ ఉంటాడని అంటారు. అందుకే ఆ ప్రాంతానికి కామాఖ్య అని పేరు పెట్టారు.

అందుకు నిదర్శనమా అన్నట్టు ఈ గుడిలో విగ్రహం ఉండదు.

గర్భగుడిలో యోనిభాగాన్ని తలపించే రాతి నిర్మాణం ఉంటుంది.

సర్వకాల సర్వావస్థల్లోనూ ఆ భాగం నుంచి నీరు ఫూటలా స్రవిస్తూ ఉంటుంది.

ఏటా వేసవికాలంలో 3 రోజులపాటు, అమ్మవారి ఋతు స్రావం జరిగే ప్రత్యేక రోజులు. ఈ 3 రోజులు ఆలయం మూసి ఉంచుతారు.

ఆ సమయంలో అక్కడకు వెళ్లడానికి చాలా మంది భయపడుతారు. 4 రోజు పెద్ద ఎత్తులో ఉత్సవం నిర్వహిస్తారు. ఇక్కడ నివసించేవారు దీనిని 'అంబుబాషి' సమయం అని అంటారు.

5వ రోజు దేవాలయం తెరుస్తారు.

అంబుబాషి రోజులలో గౌహతిలో అమ్మవారి దేవాలయములతో పాటు మిగతా దేవాలయములు అన్ని మూసే ఉంచుతారు.

అంతకు ముందే చాలా మంది భక్తులు అమ్మవారి శిలపై ఉంచమని వస్త్రాలను సమర్పిస్తారు. ఆ వస్త్రాలను అర్చకులు పార్వతీ కుండంలో ఉతికి ఆరబెట్టి వాటిని వేలం పద్ధతిలో విక్రయిస్తారు. ఆ వస్త్రాలు కొనుగోలు చేసేందుకు భక్తులు పోటీ పడతారు. ఇది దగ్గర ఉంటే వారికి ఋతుస్రావ దోషాలు, రజస్వల అయిన సందర్భంలోని దోషాలేవి అంటవని భక్తుల విశ్వాసం.

**స్థల పురాణం ?**

పూర్వం కూచ్ బెహర్ రాజా విశ్వసింహ నీలాచలంపైకి వస్తాడు.

దగ్గరలో కనిపించే మట్టిదిబ్బ ఏమిటని అక్కడున్న ఓ అవ్వను ప్రశ్నించగా అందులోని దేవత శక్తిమంతురాలని ఏ కోరికనైనా క్షణాల్లో తీరుస్తుందని చెబుతుంది.

తన రాజ్యంలో కరవు శాంతిస్తే గుడి కట్టిస్తానని మొక్కుకుంటాడు. అనుకున్నట్లుగానే రాజ్యం సస్యశ్యామలమవుతుంది. అప్పుడు గుడి కట్టించేందుకు మట్టిదిబ్బ తవ్విస్తుండగా కామాఖ్యాదేవి రాతిశిల బయటపడుతుంది.

ఆ తల్లిని అక్కడే కొలువుదీర్చి తేనెపట్టు ఆకారంలో ఉన్న గోపురాలతో ఆలయాన్ని నిర్మించాడు.

ఈ ఆలయాన్ని కాలపహార్ అనే అజ్ఞాత వ్యక్తి నాశనం చేయటంతో చిలయ్‌రాయ్ పునర్నిర్మించారు.

తదనంతర కాలంలో చేసిన చిన్న తప్పిదానికి ఆ సంస్థానానికి చెందిన రాజవంశీకులు ఎవరూ తన ఆలయంలోకి రాకుండా అమ్మవారు శపించిందని ఒక కథనం. ఆలయ ప్రవేశాన్ని కోల్పోయిన ఆ వంశస్థులు ఇప్పటికీ నీలాచలం దరిదాపుల్లోకి కూడా ప్రవేశించరు. కనీసం అమ్మవారి ఆలయాన్ని తలెత్తి కూడా చూడరు.

మొదటి నుంచి తాంత్రిక భావనలకు ప్రసిద్ధి చెందడంతో ఇక్కడ జంతుబలులు సర్వసాధారణం. మరెక్కడా లేనివిధంగా ఇక్కడ మహిషాలను సైతం బలిస్తారు.

ఇక్కడ అమ్మవారికి బలి ఇవ్వడానికి నల్లటి మనిషిని, కుక్కను, పిల్లిని, పందిని, గాడిదను, కోతి, మేక, పావురం మొదలగునవన్నీ నలుపు రంగులో ఉండాలి. అమ్మవారికి అన్నీ నల్లటి జంతువులనే బలి ఇవ్వాలి. ఇదే ఇక్కడ ఆచారం. ఆడ జంతువులను వధించరాదని నియమము.

సంధ్యావేళ దాటిన తరవాత అమ్మవారిని దర్శించుకోకూడదనే నియమం కూడా ఉంది. అందుకే సాయంత్రం దాటితే ఆలయాన్ని మూసేస్తారు.

అమ్మవారి ఆలయ ముందే ఒక పుష్కరిణి కనిపిస్తుంది. ఇది ఎంతో శక్తిమంతమైందని భక్తుల విశ్వాసం. దీన్ని ఇంద్రాది దేవతలు నిర్మించారని చెబుతారు. ఈ గుండానికి ప్రదక్షిణం చేస్తే భూ ప్రదక్షిణ చేసినంత ఫలం వస్తుందని భక్తుల భావన. ఇందులో నీరు ఎరుపురంగులో ఉంటుంది. దీన్ని సౌభాగ్య కుండం, పాతక వినాశ కుండం అని పిలుస్తారు. అమ్మ వారి యోని స్రావిత పవిత్ర జలలాతో పునీతమైన ఈ కుండంలో స్నానం చేస్తే ఎంతటి మహాపాతకమైనా నశిస్తుందని, బ్రహ్మ హత్యా పాతకమైనా నివారణ మవుతుందని విశ్వాసం.

ఇక్కడ మూడు ప్రధాన రూపాల్లో ఈ తల్లి దర్శనమిస్తుంది. అరాచకవాదులను అంతం చేసేందుకు త్రిపుర భైరవిగా రూపం ధరిస్తుంది. ఈ రూపం చాల భయంకరంగా ఉంటుంది. ఆనందంగా ఉన్నప్పుడు సింహవాహినియై దర్శనమిస్తుంది.

పరమేశ్వరునిపై అనురాగంతో ఉన్నప్పుడు త్రిపురసుందరిగా మారుతుంది.

ఈ మూడు రూపాలను ప్రజలు భక్తిభావంతో సందర్శించి జన్మధన్యమైనట్లు భావిస్తుంటారు.

# డ్రైవర్ మార్టిన్‌కు నివాళులు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): డ్రైవర్ గా ఉద్యోగం నిర్వహిస్తూ మృతి చెందిన టి మార్టిన్‌కు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నివాళులు అర్పించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్టిన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి శ్రద్ధాంజలిని ఘటించారు. డ్రైవర్ మార్టిన్ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందడం, శస్త్ర చికిత్స అనంతరం కూడా వైద్య పరంగా ఇతర సమస్యలు తలెత్తడంతో శుక్రవారం తుది శ్వాస విడిచిన విషయం విదితమే. ఈ మేరకు క్యాంపు కార్యాలయ సిబ్బందితో పాటు రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన జిల్లా ఆవిర్భావం నాటి నుండి ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ వుండేవారని కొనియాడారు. ఆయన మరణ వార్త అందరి హృదయాలను కలచివేసిందన్నారు. మార్టిన్ సేవలు సీనియర్ అధికారులు జ్ఞాపకం చేసుకునే వారని ఆయన పేర్కొన్నారు. మార్టిన్ మృతి పట్ల చింతిస్తూ అతని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి భగవంతుడు కొండంత అండగా ఉండాలని కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని మార్టిన్ కుటుంబ సభ్యులకు తెలిపారు.

# మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): వేసవి శెలవుల్లో విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో సోమవారం శిక్షణ శిబిరం ఏర్పాటైనది. స్థానిక గొల్లల పాలెం వద్ద గల ఓ ప్రయివేట్ పాఠశాలలోరెమో లయన్స్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లోవిద్యార్థులకు వేసవి బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించి ప్రతిభ గల వారికి సర్టిఫికెట్స్ మెమంటోలను అందజేశారు. కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్న మార్షల్ ఆర్ట్స్ సంఘము కృషి అభినందనీయం అన్నారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు రెమో యాదవ్ మాట్లాడుతూ భీమిలి,తగరపువలస ప్రాంతాల ప్రజలు తమ సంఘము ను అందరిస్తున్నారనే దానికి అధిక శాతం మంది విద్యార్థులు తమ సంఘము లో శిక్షణ పొందడమే నిదర్శనం అని అన్నారు. కార్యక్రమం లో సంఘము ఉపాధ్యక్షులు పీతల రమణ, డైరెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో జరిగే రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏలూరు లో జరిగే రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలనీరైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం లో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన పాలకులు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం రోజురోజుకు తీవ్రమైన సంక్షోభంలో కురుకుపోతున్నది. రైతులపై సాగు ఖర్చులు పెరుగుతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వాలు కల్పించకపోవడంతో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికల సందర్భంగా రైతుల జీవితాన్ని మారుస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వస్తున్నారు. కానీ ఆచరణలో చిన్న, పేద, మధ్యతరగతి రైతాంగం భూముల్ని వదిలి వేసే పరిస్థితికి నెట్టి వ్యవసాయాన్ని కంపెనీ, కార్పొరేట్ వ్యవసాయంగా మార్చ చూస్తున్నారు. ఈ నేపథ్యంలో జూన్ 15, 16, 17 తేదీల్లో ఏలూరులో రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంలో మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఈరోజు రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంఘం ఆఫీస్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు, జిల్లా కార్యదర్శి దంతులూరి వర్మ, జిల్లా సహాయ కార్యదర్శులు పి.శ్రీనునాయుడు, మోనంగి భాస్కరరావు 25 మంది జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# భీమిలిలో మాజీ తొలి ప్రధాని నెహ్రూ వర్ధంతి కార్యక్రమం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి కార్యాలయం లో సోమవారం భారత మాజీ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భం గా ఆయన నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం లో వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తగరపువలస లో ఐపీఎల్ తరహాలో క్రికెట్ టోర్నీ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోన్ తగరపువలస పరిధి సంగివలస (మూడుగుళ్ళు అమ్మవారి ఆలయం ఎదురుగా)ఐపీల్ తరహాలో క్రికెట్ టోర్నీ సోమవారం ప్రారంభమయ్యింది. టోర్నీ ని అక్కరమాని వెంకటరావు,మణికంత స్వీట్స్ అధినేత ఆదిమూలం నాగరాజు, వెంపాడ వెల్ఫేర్ సంఘము అధ్యక్షులు వెంపాడ శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు, పోలమాంబ యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ భీమిలి జోన్ లో తొలి సారిగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ కి సంబంధించి ఐపీల్ తరహాలో క్రికెటర్స్ ను కొనుగోలు చేసి వారి ద్వారా 7 ఫ్రాంచైజీ టీమ్( పోలమాంబ ఫైటర్స్, టీమ్ అవెంజర్స్, బి ఆర్ వారియర్స్, హిందూస్తాన్ ఎలెవెన్స్,మార్నింగ్ స్టార్స్, కింగ్స్ ఎలెవెన్స్, స్మాషర్స్ టీమ్స్) లను ఏర్పాటు చేసామని అన్నారు.14 రోజులపాటు నిర్వహించనున్న టోర్నీ లో విజేతలుగా నిలిచిన వారిలో ప్రధమ బహుమతి గా 40 వేల రూపాయిలు, ద్వితీయ బహుమతి 20 వేల రూపాయిలు ఈయనున్నట్లు నిర్వాహక ప్రతినిధులు లోవరాజు, వెంకట్, రఘులు తెలిపారు. కార్యక్రమం లో పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# 200 రోజుల పనితో పాటుగా రూ.600 ఇవ్వాలి



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడు డిమాండ్ చేశారు. మండలంలో కొత్తపేట పంచాయతీ పరిధిలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను సోమవారం నాడు ఆయన కలిశారు. ఈ సందర్భంగా దేముడు నాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 200 రోజుల కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా, రోజు కూలి 600 రూపాయలు తక్కువ కాకుండా కూలి పెంచాలని డిమాండ్ చేశారు.రోజుకు 300 రూపాయలని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ డబ్బులు రావడం లేదని అన్నారు. గతంలో వేసవికాలంలో చేస్తున్న ఉపాధి పనులకు,సమ్మర్ అలవెన్స్ కింద 30శాతం ఇచ్చేవారని, పని చేస్తున్న ప్రదేశంలో టెంట్ వేయడంతో పాటుగా పలుగు,పారా,తట్టలు, మంచినీళ్లు,మెడికల్ కిట్స్ వంట సౌకర్యాలు ఉండేవని అవి ఏవి ఇప్పుడు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెల్లూరు నూకన్న,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనలో సర్పంచులు చొరవ తీసుకోవాలి




తాడేపల్లిగూడెం: ఉపాధి కూలీలకు పని కల్పించడంలో స్థానిక సర్పంచులు కూడా చొరవ తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు సూచించారు. మండలంలోని కృష్ణయ్యపాలెం, ఉప్పరగూడెం గ్రామాల్లోని కూలీలను ఆయన సోమవారం కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలకు పూర్తిస్థాయిలో అధికారులు పని కల్పించడం లేదన్నారు. దీంతో కూలీలు అనేక ఇబ్బందుకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు పనులు కల్పించడంలో స్థానిక సర్పంచులు చొరవ తీసుకోవాలని సూచించారు. రోజు వారి వేతనం రూ.600 ఇవ్వాలని, పాత పనిముట్ల స్థానంలో కొత్త పనిముట్లు ఇవ్వాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో రూ.రెండు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.రంగారావు,సిహెచ్ నాగేశ్వరరావు,జి.గంగ భవాని,పోట్ల ధనలక్ష్మి, ధర్మయ్య, గంజి లక్ష్మణరావు, కె.మేరీ కుమారి, నత్త రాధ, మరపట్ల వెంకటరావు, సిహెచ్.సుజాత, ఎడ్లవల్లి వేణు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీరందించండి : సిపిఎం



వీరవాసరం: మండల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ మండల కమిటీ సమావేశాన్ని కేతా జ్యోతిబసు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. తాగునీరందిస్తున్న చెరువులు కలుషితమైనా అధికారుల చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ గర్భ జలాలు కూడా కలుషితం కావడంతో ఆ నీరు తాగుతున్న కొంత మంది ప్రజలు కిడ్నీ, లివర్, కేన్సర్ వ్యాధులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎండ వేడిమి వల్ల ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీలకు పని ప్రాంతంలో కనీస సదుపాయాలు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. ఉపాధి హామీ కమ్యూనిస్టుల పోరాటం వల్లే వచ్చిందని, మోడీ దయవల్ల కాదని తెలిపారు. మండలంలో రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. నామమాత్రపు మరమ్మతులతో సరిపెట్టడం సరికాదన్నారు. రోడ్ల ప్రమాదాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులే బాధ్యత వహించాలన్నారు. రామేశ్వరం నుంచి కవిటం వయా నవుడూరు, కొణితివాడ, మడుగుపోలవరం రోడ్లను విస్తరించకపోవడం దుర్మార్గమన్నారు. జూన్ మొదటి వారంలో తుపాను, అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల పట్ల పాలకులు, అధికారులు స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో పోతుల మృత్యుంజయ, బొర్రా ఆలమహరాజు, బాలం విజయకుమార్, తాళ్లూరి హరిహర రామలక్ష్మణ్, గొట్టుముక్కల శ్యాంబాబు పాల్గొన్నారు.

# మీ శరీరంలో ఈ మార్పులు ఉంటే మీ బ్లడ్ షుగర్ లెవెల్ ఎక్కువే!




మధుమేహం గురించిన అవగాహన మనలో చాలా తక్కువగా ఉంది, నిజానికి మనం అనేక అపోహలను నమ్ముతాము. ప్రపంచవ్యాప్తంగా మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య నిరంతరం పెరగడానికి ఇదే ప్రధాన కారణం. మధుమేహం లక్షణాలు తరచుగా మూత్రవిసర్జన, నెమ్మదిగా గాయం మానడం మరియు అలసట.

దురదృష్టవశాత్తు, చాలామంది ఈ లక్షణాలను విస్మరిస్తారు మరియు వ్యాధి తీవ్రం అవ్వడానికి అనుమతిస్తారు. మధుమేహంతో సంబంధం ఉన్న కొన్ని అసాధారణ లక్షణాలు ఉన్నాయి. ఈ లక్షణాలను గుర్తించడం ద్వారా, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు.

**మెడ నల్లబడటం:** మెడపై చర్మం మందంగా మరియు నల్లగా ఉండటం మధుమేహానికి సంకేతం. ఈ చర్మం కొన్నిసార్లు గరుకుగా మారుతుంది. అకాంథోసిస్ నైగ్రికన్స్ అని పిలువబడే ఈ పరిస్థితి గజ్జ మరియు చంకలలో కూడా కనిపిస్తుంది.

**మూత్ర మార్గం అంటువ్యాధులు:** మూడు ప్రాథమిక కారణాల వల్ల, అనియంత్రిత అధిక రక్త చక్కెర స్థాయిలు ఉన్న వ్యక్తులు మూత్ర మార్గము అంటువ్యాధులు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్న యూరినరీ ట్రాక్ట్ బ్యాక్టీరియా పెరుగుదలకు కారణమవుతుంది. దాంతో నిరోధక వ్యవస్థ పనితీరును ప్రభావితం చేస్తుంది.

**సువాసనగల శ్వాస:** మధుమేహ లక్షణాల్లో మరొక లక్షణం ఫ్రూట్ వాసన, దీనిని వైద్యపరంగా డయాబెటిక్ కీటోయాసిడోసిస్ అంటారు. శరీరం ఇన్సులిన్‌ను ఉపయోగించలేనప్పుడు అది శక్తి కోసం కొవ్వును విచ్ఛిన్నం చేస్తుంది మరియు ప్రక్రియలో కీటోన్‌లు విడుదలవుతాయి. రక్తంలో కీటోన్లు అధికంగా ఉండటం వల్ల శ్వాసలో అసిటోన్ వాసన లేదా పండ్ల వాసన వస్తుంది.

**నోరు తడి ఆరిపోవడం:** నోరు పొడిబారడం మధుమేహం యొక్క అసాధారణ లక్షణం. అధికచక్కెర లాలాజల స్రావాన్ని తగ్గిస్తుంది, కాబట్టి నోరు పొడిబారుతుంది. ఫలితంగా, నోటిలో చాలా తక్కువ లాలాజలం స్రవిస్తుంది. ఇది దంతాలు మరియు చిగుళ్ళకు కూడా ప్రమాదాన్ని కలిగిస్తుంది.

**వికారం:** వికారం మరియు వాంతులు ఆరోగ్య సమస్యలకు శరీరంలో సాధారణ ప్రతిచర్య. ముఖ్యంగా, ఇది మధుమేహం యొక్క ప్రధాన లక్షణం. మధుమేహం శరీరంలో జీర్ణ సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. అధిక రక్త చక్కెర గ్యాస్ట్రోపరేసిస్‌కు కారణమవుతుంది, ఇది మీరు ఆహారాన్ని జీర్ణం చేసే విధానాన్ని ప్రభావితం చేస్తుంది.

**కాలులో విపరీతమైన నొప్పి:** కాళ్లు లేదా పాదాలలో నొప్పి ఎక్కువగా ఇబ్బంది కలిగిస్తుంటే, అది ఆ వ్యక్తి రక్తంలో చక్కెర అధికంగా ఉండవచ్చని సంకేతం. మధుమేహం, లేదా డయాబెటిక్ న్యూరోపతి వల్ల కలిగే నరాల నష్టం, అవయవాలలో నొప్పి లేదా తిమ్మిరికి దారితీస్తుంది. చాలా మంది వ్యక్తులు తమ అవయవాలలో మంటను అనభవిస్తారు.

# రోజూ ఉదయం నానబెట్టిన శెనగలు గుప్పెడు తినండి



శరీరం ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనినైనా చురుగ్గా, సమర్థవంతంగా చేయగలుగుతారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని ఎంచుకుని తినాలి. ఉదయం పూట ఖాళీ కడుపుతో పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటే, ఆ ఆహారాలలోని పోషకాలను శరీరం పూర్తిగా గ్రహిస్తుంది. కాబట్టి అల్పాహారం ఆరోగ్యకరంగా ఉండాలని అంటారు. అలాగే ఉదయం పూట ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం చాలా మంచిది. ఆ ఆహారాల జాబితాలో శెనగలు కూడా ఒకటి. ఉదయాన్నే నిద్రలేచి ఖాళీ కడుపుతో శెనగలు తింటే అందులోని పోషకాలు పూర్తిగా శరీరంలోకి చేరి అనేక రోగాల బారిన పడకుండా ఉంటాయి.

చికపీస్(శెనగలు)లో నలుపు మరియు తెలుపు అనే రెండు రకాలు ఉన్నాయి. బ్లాక్ చిక్ పీస్ లో ఐరన్ మరియు ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ నల్ల శెనగలను ఉడకబెట్టడం కంటే, నీటిలో నానబెట్టి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒక పిడికెడు తింటే శరీరంలో ఎన్నో అద్భుతాలు జరుగుతాయి.

**1. ప్రొటీన్ మరియు ఐరన్ ఎక్కువగా ఉంటుంది:** శాకాహారులకు ప్రొటీన్ లోపం వచ్చే ప్రమాదం ఎక్కువ. కాబట్టి అలాంటి వారికి ఆహారంలో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటే ప్రొటీన్ పెరుగుతుంది. శనగలను నానబెట్టి ఉదయాన్నే ఒక పిడికెడు తింటే శరీరానికి కావలసిన ప్రొటీన్లు అందుతాయి. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనత నుండి కూడా బయటపడవచ్చు.

**2. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** నానబెట్టిన చికపీస్‌లో పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి వాటిని రోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడు తుంది. ఇది శరీరం నుండి హానికర మైన టాక్సిన్స్‌ను బయటకు పంపడా నికి మరియు శరీరం మరియు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. మీరు ఇప్పటికే జీర్ణ సమస్యలతో బాధపడు తుంటే, ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన శనగలు తినడం వల్ల మలబద్ధకం మరియు అజీర్ణం నుండి బయటపడవచ్చు.

**3.గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది :** నానబెట్టిన చికపీస్‌లో యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే అవ సరమైన ఖనిజాలు కూడా ఇందులో ఉన్నాయి. ఫలితంగా, గుండె సమస్యల ప్రమాదం తగ్గుతుంది.

**4. బరువు తగ్గడంలో సహాయపడు తుంది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తు న్నారా? :** అలాంటప్పుడు శనగలు చాలా సహాయం చేస్తాయి. ఎందుకంటే నల్ల శనగల్లో యాంటీ ఆక్సిడెంట్లే కాకుండా, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది మరియు ఆకలిని అరికడుతుంది. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంటే ఖండాంతర ఆహారాల పట్ల ఆకలి తగ్గుతుంది. ఫలితంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**5. కొలెస్ట్రాల్ కరిగిస్తుంది :** నల్ల శెనగల్లో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పిత్త ఆమ్లాలను బంధించడంలో సహాయపడుతుంది మరియు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గిస్తుంది. ప్రధానంగా ఇందులో ఉండే డైటరీ ఫైబర్ మొత్తం ఆరోగ్యానికి మంచిది.

**6. జుట్టుకు మంచిది :** బ్లాక్ బీన్స్ లో అవసరమైన విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. జు ట్టు ఆరోగ్యానికి ఇవి చాలా అవసరం. మరియు ఇందులోని ప్రొటీన్ జుట్టు కుదుళ్లను బలంగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కాబట్టి మీకు హెయిర్ ఫాల్ ఎక్కువగా ఉన్నట్లయితే, ప్రతిరోజూ ఉదయం శెనగలను నానబెట్టి తినండి.

**7. శక్తిని పెంచుతుంది:** మీరు తీవ్రమైన శారీరక అలసట, బలహీనతను అనుభవిస్తున్నారా? కాబట్టి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన నల్ల శనగలను ఒక గుప్పెడు తినండి. ఇది రోజంతా శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. ప్రధానంగా శనగలును రోజూ తీసుకుంటే శరీర బలం పెరిగి బలహీనత నివారిస్తుంది.

**8. రక్తంలో చక్కెర నియంత్రణ:** ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన బ్లాక్ బీన్స్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే, బ్లాక్ బీన్స్‌లోని కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు నెమ్మదిగా జీర్ణమవుతాయి మరియు చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తాయి. మరియు బ్లాక్ బీన్స్‌లోని కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి మరియు టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**9. క్యాన్సర్ నివారిస్తుంది:** ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన కొన్ని నల్ల శెనగలలో ఉండే ఫైటోన్యూట్రి యెంట్లు మరియు యాంటీఆక్సిడెంట్ల కారణంగా రొమ్ము మరియు పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

**10.చర్మం కాంతివంతంగా మారుతుంది:** మనం తినేవి మన ముఖం మీద ప్రతిబింబిస్తాయి. ప్రతి రోజూ ఉదయాన్నే నానబెట్టిన నల్ల శనగలు ఒక గుప్పెడు తీసుకుంటే, చర్మ సమస్యలను నివారించి, చర్మ కాంతిని పెంచుతుంది.

# బ్రేక్ ఫాస్ట్ మానేస్తే బరువు తగ్గుతారా?



ఉదయం లేవగానే మనందరం ఎదురుచూసేది ఏదైనా ఉందంటే అది అల్పాహారమే. ప్రతి ఒక్కరూ అల్పాహారం తినడానికి ఇష్టపడతారు కానీ చాలా మంది వారి పని భారం మరియు బద్ధకం కారణం గా అల్పాహారం తినకుండా మానేస్తుంటారు.

రోజు ప్రారంభంలో మనం తీసుకునే అల్పాహారం చాలా ముఖ్యం. ఎందుకంటే రోజు ప్రారంభంలో మనం తీసుకునే అల్పాహారం ఆరోజుకి ఒక ఇంజన్ లా పనిచేస్తుంది. భోజనంలో అది రారాజు అని, రోజులో అత్యంత ముఖ్యమైన భోజనం అని చాలా ఏళ్లుగా చెబుతున్నారు. అయితే బ్రేక్‌ఫాస్ట్‌కి ఇంత ప్రాధాన్యత ఇవ్వడం అవసరమా, దాని గురించి చెప్పేదంతా నిజమేనా అనేది మనం తెలుసుకోవాలి. ఇక్కడ, మీరు అల్పాహారం గురించి కాలక్రమేణా చెప్పబడిన అపోహలు మరియు వాస్తవాల గురించి తెలుసుకోవచ్చు.

**అపోహ:** అల్పాహారం రోజులో అత్యంత ముఖ్యమైన భోజనం

**వాస్తవం:** ఇది పూర్తిగా తప్పు కానప్పటికీ, ఇది పూర్తిగా సరైనది కాదు. ఎందుకంటే మనం రాత్రి 8నుండి 9, 10 గంటలకు తీసుకున్న ఆహారం తర్వాత మన శరీరం రాత్రంతా ఎక్కువ గంటలు ఆహారం ఉండదు. కాబట్టి, ఉదయం మనం తినే మొదటి భోజనం కాబట్టి అల్పాహారం మన ఆహారంలో ముఖ్యమైన భాగం. ఉదయం తినడం వల్ల జీవక్రియ మొదలవుతుంది, అయితే బ్రేక్ ఫాస్ట్ లో మనం ఏమి తింటాము అనేది కూడా చాలా ముఖ్యం. అంతే కాకుండా ఉదయం ఏం తింటున్నాం, రోజంతా ఎప్పుడు తింటున్నాం అనేది ముఖ్యం. మీరు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య భాగాలను తిన్నంత మాత్రాన మీరు రోజుకు మూడు లేదా రెండు పూటలా తిన్నా పర్వాలేదు.

**అపోహ:** అల్పాహారం తినడం వల్ల రోజంతా తక్కువగా తినవచ్చు

**వాస్తవం:** మీరు ఫైబర్ మరియు ప్రొటీన్లతో కూడిన అల్పాహారాన్ని తీసుకుంటే, అది మీ ఆకలిని బాగా నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, అల్పాహారం తినడం వల్ల రోజులో మీ మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గిపోతుందని ఎటువంటి హామీ లేదు. బ్రేక్‌ఫాస్ట్ స్కిప్పర్లు చాలా కాలంగా తినని కారణంగా లంచ్‌లో ఆకలి ఎక్కువగా ఉండవచ్చు, కానీ అల్పాహారం తినే వారు తక్కువ కేలరీలు తింటున్నారని దీని అర్థం కాదు. దాహం, నీరసం లేదా ఒత్తిడి వంటి అనేక కారణాలు అల్పాహారం తిన్న తర్వాత కూడా రోజంతా హమ్ చేసేలా చేస్తాయి.

**అపోహ:** అల్పాహారం తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు

అల్పాహారం తినడం ఒక వ్యక్తి రోజంతా వారి కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుందనే భావనపై ఆధారపడి ఉంటుంది. అయితే, మీకు ఇష్టమైన మరియు పోషకమైన అల్పాహారం లేకపోతే, మీరు అల్పాహారం మానేసిన వారి కంటే మధ్యాహ్నం ఎక్కువగా తినడానికి అవకాశం ఉంటుంది. బరువు తగ్గడం విషయానికి వస్తే మీరు తినే ఆహారం నాణ్యత చాలా ముఖ్యం. అందువల్ల, అల్పాహారం తినడం వల్ల మీరు బరువు తగ్గాల్సిన అవసరం లేదు, ఎందుకంటే మీరు బరువు తగ్గడానికి కేలరీల లోటులో ఉండాలి.

**అపోహ:** అల్పాహారం మానేయడం వల్ల కండరాల నష్టం జరుగుతుంది

**వాస్తవం:** మీరు బలాన్ని పొందేందుకు ప్రయత్నిస్తుంటే మరియు అల్పాహారం మానేయడం వల్ల కండరాల నష్టం జరుగుతుందా అని ఆలోచిస్తున్నట్లయితే, చింతించకండి. దీర్ఘకాల ఉపవాసం కండరాల ద్రవ్యరాశిని తగ్గించగలదనేది నిజమే అయినప్పటికీ, కండర ద్రవ్యరాశిని విచ్ఛిన్నం చేయడానికి శరీరానికి 16 గంటల ఉపవాసం అవసరం. మీరు డిన్నర్‌ను దాటవేయాలని ప్లాన్ చేస్తే తప్ప, కండరాల బలం కోల్పోవడం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

**అపోహ:** అల్పాహారం మానివేయడం బరువు తగ్గడానికి సహాయపడుతుంది

కొందరు వ్యక్తులు బరువు తగ్గాలనే ఉద్దేశంతో అల్పాహారాన్ని దాటవేయడాన్ని ఎంచుకుంటారు. అయితే, మీరు అల్పాహారం దాటవేసి, 300 కేలరీలు ఆదా చేస్తే, మధ్యాహ్నన భోజనం మరియు రాత్రి భోజనంలో 600 లేదా అంతకంటే ఎక్కువ కేలరీలు తింటే, మీరు బరువు తగ్గలేరు ఎందుకంటే మీ శరీరం ఎక్కువ క్యాలరీలను ఒకే సారి తగ్గించదు. అలాగే, ప్రతి ఒక్కరి అల్పాహారం అవసరాలు భిన్నంగా ఉంటాయి. కొంతమంది ఉదయాన్నే ఒక పండు తిని కడుపు నింపుకుంటారు, మరికొందరికి టోస్ట్ మరియు ఆమ్లెట్ తింటారు.ఇలా కేలరీల వినియోగం మరియు బరువు తగ్గడం గురించి మాట్లాడేటప్పుడు ఈ ప్రాధాన్యతలు ముఖ్యమైనవి.

**అపోహ:** పోషకమైన అల్పాహారం సిద్ధం చేయడానికి చాలా శ్రమ పడుతుంది

**వాస్తవం:** ఆహారం యొక్క నాణ్యత మరియు పోషకాల కంటెంట్ దాని సమయం కంటే చాలా ముఖ్యమైనది. ఇక్కడ అతిపెద్ద అల్పాహారం అపోహలను ఛేదిద్దాం. ఆరోగ్యకరమైన అల్పాహారం సిద్ధం చేయడానికి ఎక్కువ శ్రమ అవసరం లేదు. ఉదాహరణకు, గింజలు మరియు క్రీమ్‌తో ఆరోగ్యకరమైన సలాడ్‌ను సిద్ధం చేయడానికి కొన్ని నిమిషాలు మాత్రమే పడుతుంది. టోస్ట్‌తో గిలకొట్టిన గుడ్ల ప్లేట్ 10 నిమిషాలు పడుతుంది. ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ మరియు మంచి కొవ్వులు అధికంగా ఉండే మీ బ్రేక్‌ఫాస్ట్ ఐటమ్‌లను ఎంచుకున్నారని నిర్ధారించుకోండి.

# మడమల మీద ఒత్తిడి పడితే నొప్పి వస్తుందా..



మడమ నొప్పికి ప్రధాన కారణం ప్లాంటార్ ఫాసిటిస్. అరికాలి మడమ ఎముక నుండి పాదాల బంతి వరకు నడిచే బలమైన స్నాయువు. మడమ ఎముకకు లిగమెంట్ అంటుకునే చోట నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య 40-70 ఏళ్ల వయస్సులో ఎక్కువగా కనిపిస్తుంది.

గర్భిణీ స్త్రీలలో ప్లాంటార్ ఫాసిటిస్ కూడా ఎక్కువగా కనిపిస్తుంది. ఇది అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారిలో కూడా సంభవిస్తుంది.

అకిలెస్ టెండినిటిస్ అనేది మీ కండరాలను మడమ ఎముకకు కలిపే కణజాల బ్యాండ్. నడుస్తున్నప్పుడు, దూకేటప్పుడు, పరిగెత్తేటప్పుడు దీన్ని ఉపయోగిస్తారు. అకిలెస్ టెండినిటిస్ అనేది రన్నర్లు, భారీ వ్యాయామం చేసేవారిలో ఒక సాధారణ సమస్య.

హీల్ బుర్సిటిస్ అనేది గట్టిగా నడవడం వల్ల మడమల మీద మంట వస్తుంది. బూట్లు మడమపై ఎక్కువ ఒత్తిడిని కలిగించినప్పుడు కూడా ఈ సమస్య ఏర్పడుతుంది. మీరు సాధారణంగా మడమ లోపల లేదా వెనుక భాగంలో నొప్పిని అనుభవించవచ్చు. రోజు గడుస్తున్న కొద్దీ ఈ నొప్పి తీవ్రమవుతుంది.

యువ క్రీడాకారులలో మడమ నొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. ఇది సాధారణంగా 8-13 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలను, 10-15 సంవత్సరాల మధ్య వయస్సు గల అబ్బాయిలను ప్రభావితం చేస్తుంది. మడమ ఎముక పాదాల స్నాయువుల కంటే వేగంగా పెరుగుతుంది. హీల్ స్పర్స్ వల్ల మడమ ఎముక దిగువన అస్థి పొడుచుకు వస్తుంది. అథ్లెట్లలో మడమ స్పర్స్ ఒక సాధారణ సమస్య. మడమ నొప్పి నుండి తాత్కాలిక ఉపశమనం పొందడానికి వేడి నీటి బ్యాగ్‌తో మసాజ్ చేసుకోండి. ఇది నొప్పిని తగ్గించడమే కాకుండా ఒత్తిడిని తగ్గిస్తుంది. లేదా బాటిల్‌లో నీళ్లు నింపి ఫ్రిజ్‌లో పెట్టండి. గట్టిపడ్డాక సీసాని గుడ్డలో చుట్టి అరికాళ్లపై మసాజ్ చేయాలి. లేదా రెడీమేడ్ ఐస్ ప్యాక్ కూడా ఉపయోగించవచ్చు. లేదా ఒక బకెట్ గోరువెచ్చని నీటిలో కొంచెం పసుపు, ఉప్పు వేయండి. అందులో మీ పాదాలను కాసేపు నానబెట్టండి. దీంతో మడమ నొప్పి కూడా తగ్గుతుంది.

# మీరు నాన్ స్టిక్ పాన్స్ ని వాడుతున్నారా.. !



మారుతున్న కాలం ప్రకారం.. అందరూ కొత్త జీవనానికి అలవాటు పడుతున్నారు. టెక్నాలజీ కూడా పెరుగుతుంది. ఇంట్లో, వంటింట్లో కొత్త కొత్త వస్తువులు వస్తున్నాయి. ఈ క్రమంలో గృహిణులకు హెల్ప్ చేసే నాన్ స్టిక్ పాన్స్ వచ్చాయి. వేపుళ్లకు ఇది సరిగ్గా సరిపోతుంది. ఆయిల్ ఎక్కువ వేయకుండా, మాడకుండా ఉంటాయి. దీంతో ఆడవాళ్లందరూ వీటికే ఓటు వేశారు. చాలా మంది ఇప్పుడు ఈ నాన్ స్టిక్ పాన్సే వాడుతున్నారు. అందులో ఈ నాన్ స్టిక్ పాన్స్ పై దోశలు వేస్తే తక్కువ ఆయిల్ తో క్రిస్పీగా, సాఫ్ట్ గా వస్తాయి. అయితే కొన్ని రోజులకు వీటిపై ఉన్న కోటింగ్ ఊడిపోయి చూడటానికి బాగోవు. అలాంటి వాటిని వాడకపోవడమే బెటర్. అయితే వీటిని క్లీన్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలి. ఇతర గిన్నెలు వాష్ చేసినట్లు.. ఇవి చేస్తే వాటి కోటింగ్ పోతాయి. అలా అవ్వకుండా.. ఇవి ఎక్కువ రోజులు రావాలంటే కొన్ని టిప్స్ పాటించాలి.

**నూనె అస్సలు వాడకూడదు:** నాన్ స్టిక్స్ పాత్రలు వాడేపట్టప్పుడు నూనె అస్సలు వాడకూడదని చెబుతారు. అయితే కొద్ది మొత్తం లో ఆయిల్ ని వాడవచ్చు. కొంచెం నూనె పాన్ మొత్తం స్ప్రెడ్ చేసి.. ఆ తర్వాత పేపర్ తో పాన్ అంతా తుడవాలి.

**ఎసిడిక్ ఫుడ్స్ ని వాడకూడదు:** నాన్ స్టిక్ పాన్స్ లో ఎసిడిక్ ఫుడ్స్ ని చేయకూడదు. అలా చేస్తే వాటి కోటింగ్ త్వరగా పోతుంది.

**ఎక్కువగా వాడకూడదు:** నాన్ స్టిక్ పాత్రలు బావుంటున్నాయి కదా అని అన్నింటికి వాటినే వాడకూడదు. ఎక్కువ ఆహారాలు వండి.. ఎక్కువగా వాష్ చేస్తే వాటిపై ఉండే నాన్ స్టిక్ పొర ఊడిపోతుంది.

**మెటల్ స్పూన్స్-కత్తులు వాడకూడదు:** నాన్ స్టిక్ వాడేటప్పుడు మెటల్ స్పూన్స్, పదునైన కత్తులు వాడకూడదు. కత్తులని వాడటం వల్ల నాన్ స్టిక్ తవాపై పొర ఊడి వచ్చే ప్రమాదం ఉంది.

**మీడియం మంట మీదనే వాడాలి:** నాన్ స్టిక్ పాత్రలను హై ఫ్లేమ్ లో ఉంచకూడదు. ఈ పాన్స్ తక్కువ, మధ్యస్థ వేడికి అనుకూలంగా ఉంటాయి.

**నాన్ స్టిక్ పాన్స్ ని ఇలా క్లీన్ చేయాలి:** ఈ పాత్రలను సబ్బు నీటితో క్లీన్ చేయవచ్చు. ఆ తర్వాత మెత్తని స్పాంచ్ తో క్లీన్ చేసుకోవాలి. అలాగే పదునైన అంచులు ఉన్న కంటైనర్ మధ్యలో వీటిని పెట్టకూడదు. వీటికంటూ సపరేట్ ప్లేస్ ఉండాలి. వీటిని వంట చేసిన వెంటనే కడగకూడదు. కాసేపు నీటిలో నానబెట్టి కడగాలి.

ఇలా చిన్న చిన్న టిప్స్ పాటిస్తే.. నాన్ స్టిక్ పాన్స్ ఎక్కువ రోజులు వస్తాయి. అయితే ఈ నాన్ స్టిక్ పాన్స్ ని వాడితే క్యాన్సర్ వస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు కూడా చెప్పాయి. వీటి వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువ కానీ.. బెనిఫిట్స్ ఉండవని చెబుతున్నారు.

# ధనియాలు, జీలకర్ర, బెల్లం కలిపి చిన్నచిన్న గులికల్లా తీసుకుంటే?



ధనియాలు. మసాలలో వీటిని విరివిగా వాడుతుంటారు. ధనియాల తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. నిద్రలేమితో బాధపడే వారు ధనియాల కషాయంలో కొద్దిగా పాలు కలుపుకొని తాగితే నిద్ర బాగా పడుతుంది. ధనియాలు, జీలకర్ర, బెల్లం కలిపి నూరుకుని గులికల్లా చేసుకొని మూడు పూటలా ఒక్కోటి వేసుకొంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి.

గర్భవతులు తమ ఆహారంలో ధనియాలు తీసుకోవడం వల్ల గర్భకోశానికి ఎంతో మేలు కలుగుతుంది. అజీర్తితో బాధపడేవారు ధనియాలకి తగినంత ఉప్పు కలిపి దోరగా వేయించి మిక్సీలో వేసి పొడిచేసి రోజూ ఆ పొడి వాడితే సమస్య తగ్గుతుంది. కడుపులో మంట, కడుపు నొప్పి, తలనొప్పి, మలబద్ధకం వున్నవారు ధనియాల పొడిని మజ్జిగలో కలుపుకొని త్రాగితే తగ్గిపోతుంది.

బియ్యం కడిగిన నీటిని కలిపి ధనియాలు మెత్తగా నూరి, ముద్ద చేసి దానికి పటికబెల్లం చేర్చి కొద్ది మోతాదుల్లో తింటే పిల్లలకు వచ్చే దగ్గు, ఆయాసం తగ్గుతాయి. ధనియాలు తీసుకోవడం వల్ల స్త్రీలతో పాటు పురుషులకు కొత్త శక్తి వస్తుంది, మేలు చేస్తుంది.

## ఆర్యవైశ్య యువజన సంఘము అధ్యక్షునిగా న్యాయవాది సునీల్



ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సునీల్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి ఆర్య వైశ్య యువజన సంఘము అధ్యక్షునిగా న్యాయవాది ముమ్మిడిశెట్టి సునీల్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సోమవారం దేవస్థానం 2024-25 సంవత్సరం కు గాను కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. దీనిలో ఆర్య వైశ్య యువజన సంఘము కార్యదర్శి గా ఉసిరికల వెంకటేష్, ఆర్యవైశ్య దేవస్థానం అధ్యక్షులు గా పూసర్ల శ్రీనివాసరావు, కార్యదర్శి గా బొండా వెంకట నాగ బాలాజీ, కోశాధికారిగా ఎం వి జగన్నాధ గుప్తా, వాసవి ప్రార్ధన మందిరం అధ్యక్షులు గా కట్టమూరి రమణా రావు, కార్యదర్శి గా కంచర్ల కామేష్, కోశాధికారిగా బొండా కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మంధ వెంకట పార్వతీశం వ్యవహారించారు. ఈ సందర్భంగా ఎన్నికయినా ప్రతినిధులు మాట్లాడుతూ తాము ఆర్య వైశ్యుల ప్రగతి కి పాటు పడతామని ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమం లో న్యాయవాది పోలిశెట్టి వెంకటేష్, ఉసిరికల బంగార్రాజు( తాతాజీ), గుగ్గిళ్ల సాయి, కట్టమూరి వెంకన్న బాబు ( వినయ్), సంఘము మాజీ అధ్యక్షులు బొండా నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అనంత్ అంబానీ వివాహానికి విశాఖవాసి "చిరు" కానుక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వివాహానికి విశాఖవాసి చిరు కానుకను సిద్ధం చేశారు. ఈనెల 28 నుంచి 30 వరకు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ల ప్రి వెడ్డింగ్ ఈవెంట్ వివిధ దేశాలలో జరగనుంది. వీరి వివాహాన్ని పురస్కరించుకొని నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ ఒక ప్రత్యేకమైన, అరుదైన బహుమతిని వారికి సిద్ధం చేశారు చిరుధాన్యాలతో అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ల చిత్రపటాన్ని తయారు చేశారు. దాదాపు పది రోజులు శ్రమించి వీరిరువురి చిత్రపటాన్ని మిల్లెట్స్ తో ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. త్వరలో ఈ చిత్రపటాన్ని అనంత్ అంబానీకి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల భారత్‌లో జరిగిన వీరి తొలి ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో అనేకమంది అతిథులు పాల్గొనడం, ప్రపంచవ్యాప్తంగా దీనిని కోట్లాది మంది వీక్షించడం జరిగింది. అది చూసిన విజయ్ కుమార్ తనదైన శైలిలో తాను నిపుణత సాధించిన చిత్రకళా రంగంలో ఒక అపురూపమైన బహుమతి సిద్ధం చేయాలని ఆలోచన చేశారు. ఆదిశగా పనిచేస్తూ మిల్లెట్స్ తో అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ జంట భారీ చిత్రపటాన్ని తయారు చేశారు. గత ఏడాది కాలంగా విజయ్ కుమార్ మిల్లెట్స్‌తో వందలాది చిత్రాలను తీర్చిదిద్దారు.

## భీమిలిలో ఉచిత హెూమియో వైద్య శిబిరం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక చిన్న బజారు కూడలి యాతకుమ్మరిపాలెం రోడ్ వద్ద ఆదివారం 72 వ ఉచిత హెూమియో వైద్య శిబిరం ఏర్పాటైనది. కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వైద్యులు జగన్నాధరావు, టి జె మోహన్ సిబ్బంది సుమారు 95 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమం లో ఫౌండేషన్ ప్రతినిధులు కె ఎస్ ఎన్ మూర్తి, కె వి భానోజీరావు, కె శ్రీనివాసరావు, సభ్యులు వి లక్ష్మణ రావు, వి శ్రీనివాసరావు, వి రాంబాబు, ఎం శంకర్, గంధ రాము, ఎన్ కిషోర్, కె సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ఆధ్వర్యంలో 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ సీఐ బాల సూర్యారావు నేతృత్వంలో పరవాడ మండలం మంత్రి పాలెంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా మంత్రి పాలెం జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ అపార్ట్మెంట్ వద్ద సరైన పత్రాలు లేని 18' ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పరవాడ పోలీసులు.

రికార్డు లేని వాహనాలు , నేరస్తులు గురించి కార్డెన్ సెర్చ్ చేస్తుండగా రికార్డులు లేని 18' ద్విచక్ర వాహనాలు పట్టుబడినట్లుగా సీఐ బాల సూర్యరావు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న వాహనాలను పరవాడ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# మెగా మెడికల్ క్యాంప్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రకాష్ ఫౌండేషన్ చైర్మన్ ములకల పల్లి ప్రకాష్ జన్మదిన సందర్భంగా డా.బాబు జగజీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ దుర్గవాణిపాలెం పెదగంట్యాడ "ఉచిత కంటి వైద్య శిబిరం పుష్పగిరి మరియు మెడికవర్ హాస్పిటల్ ,ఉచిత దంత వైద్య శిబిరం వి డెంటల్ కేర్ మరియు రక్తదాన శిబిరం వందే భారత్ బ్లడ్ బ్యాంక్ మరియు మెడికవర్ హాస్పిటల్ వారి చే ఉచిత బీపీ మరియు షుగర్ క్యాన్సర్ టెస్ట్లు ,గుండె సంబందించిన ఈసీజీ ఉచితంగా చేయడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు గారు దుర్గవాణిపాలెం గ్రామ అధ్యక్షులు గంట్యాడ గురుమూర్తి జనసేన గాజువాక ఇంచార్జ్ కోన తాతారావు 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందా రెడ్డి గాజువాక బీజేపీ కో కన్వీనర్ సోంబాబు గుటూరు శంకరరావు ములకలపల్లి ఈశ్వరరావు టేకటి పెంటయ్య 75వార్డు టీడీపీ అధ్యక్షులు నమ్మి అప్పారావు దొమ్మేటి పెంటయ్య సన్యాసమ్మ పెద్దాడ సోమినాయుడు టెకటి అప్పారావు బీజేపీ మండలం అధ్యక్షులు కిలాని ముసలయ్య యల్లబిల్లి వెంకటరావు మహాత్మా గాంధీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జాగరపు శీను జనసేన నాయకులు ములకలపల్లి వంశీ యల్లబిల్లి గోవింద్ కుమార్ కూటమి నాయకులు హాస్పటల్ సిబ్బంది డాక్టర్లు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఈ ఏడాది పాఠ్యపుస్తకాలు అగచాట్లు తప్పవా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ తరగతులు విద్యార్థులకు ఈ ఏడాది సకాలంలో పాఠ్యపుస్తకాలు అందే పరిస్థితి లేనట్టేనని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విద్యాశాఖ అధికారుల పై విమర్శలు చేశారు .గత ఏడాది అందరికీ పాఠ్యపుస్తకాలు అందలేదని ఈ ఏడాది కూడాప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు అదనపు భారం పడే విధంగా ఉందని, బయట మార్కెట్లో జూనియర్, సీనియర్ ఇంటర్ పాఠ్యపుస్తకాలను 1550 నుండి 1800 వరకు కొనుగోలు చేయవలసి వస్తుందని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ఇవి కూడా డబ్బులు కొనుగోలు చేద్దామన్న పూర్తి స్థాయిలో దొరకడం లేదని ఇంగ్లీషు, తెలుగు మీడియం రెండు కలిసి,ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకుతెలుగు లేదా సంస్కృతం పాఠ్యపుస్తకం ధర 150 రూపాయలు,ఇంగ్లీషు 220 రూపాయలు,వన్ఎ 320 రూపాయలు, వన్ బి 300,ఫిజిక్స్ 280 రూపాయలు, కెమిస్ట్రీ 280,బోటనీ 220 రూపాయలు, జువాలజీ పాఠ్యపుస్తకం 230 రూపాయలకు, ఆర్ట్స్ గ్రూపులకు చెందిన తెలుగు ఇంగ్లీష్ మీడియం వారికి తెలుగు పాఠ్య పుస్తకం 150 రూపాయలు, ఇంగ్లీష్ 230 రూపాయలు, ఎకనామిక్స్ 200,కామర్స్ 180, కామర్స్ తీరి150, సివిక్స్ పాఠ్యపుస్తకం 180 రూపాయలకు అమ్ముతున్నారని, ప్రతి పాఠ్యపుస్తకం పై ఉన్న ధర కంటే 40 రూపాయలు నుండి 50 రూపాయలు వరకు వ్యాపారులు వసూలు చేస్తున్నారని అయినా విద్యాశాఖ అధికారులకు గాని, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకి గాని చీమకుట్టినట్టు లేదని, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం సరికాదని, ఎన్నికల గురించి తపన తప్ప, విద్యా వ్యవస్థని కుదరిద్దామని బొత్స కి లేదని వెంకటరావు అన్నారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ 2025 లో సిబిఎస్ఈ సిలబస్ ప్రవేశపెడతామని కారణంతో ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇవ్వవలసిన పాఠ్యపుస్తకాలను నిలిపివేయడం అన్యాయ మని, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇప్పటికైనా కళ్ళు తెరిచి సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని వెంకటరావు, సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## ఎన్నికల ఫలితాలు వెల్లువడనున్న సందర్భంలో రాజకీయ పార్టీలు, ప్రజలు సంయమనంతో వ్యవహరించాలి





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జూన్ 1వ తేదీన ఎగ్జిట్ పోల్స్, 4వ తేదీన 6 అసెంబ్లీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు అనకాపల్లి మండలం, శంకరం గ్రామం, కలెక్టరేట్ వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ లో ఓట్ల లెక్కింపు, ఫలితాలు విడుదల సందర్భంగా వివిధ రకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ కోరారు.అనకాపల్లి పట్టణం, పెంటకోట కన్వెన్షన్ లో జరిగిన సమావేశానికి అనకాపల్లి నియోజకవర్గంలోని అనకాపల్లి , కసింకోట మండలాలకు చెందిన వై.సి.పి., టి.డి.పి, జనసేన., బి.జె.పి మరియు ఇతర పార్టీల ముఖ్య నాయకులతో "శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు" ను జిల్లా ఎస్పీ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించి, జిల్లాలో ఎన్నికల సరళిని ప్రశాంతంగా జరిపేందుకు సహకారం అందించినందుకు గాను అభినందించారు మరియు అదే విధమైన సంయమనం, సహకారం ఎగ్జిట్ పోల్స్ మరియు ఎన్నికల ఫలితాల రోజులలో కూడా పాటించాలని తెలియజేశారు.

కౌంటింగ్ కు ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కానీ, పెన్ పేపర్ మొదలగు వాటిని అనుమతించరని తెలిపారు.కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, మందు గుండు సామాగ్రి ని కాల్చ కూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూ డదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షిం చబోమని, ప్రజలందరూ సంయ మనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

ఎవరైనా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా, ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల యొక్క తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకరరావు, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు,కసింకోట ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, ఎస్సైలు సత్యనారా యణ, అలీ షరీఫ్ మరియు అనకాపల్లి సబ్ డివిజన్ అధికారులు మరియు మండల రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ దివంగత నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమాలను ఈనెల 28న అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో వాడవాడలా గ్రామాల్లో పట్టణాలలో అన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని, నిర్వహించిన కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జూన్ 4వ తేదీన కూటమి ప్రభుత్వం తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాబోతుందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్న ఎన్టీఆర్ జ్ఞాపకాలని నెమరువేసుకుంటూ ప్రతి చోట జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థలు తెలుగు మహిళ తెలుగు రైతు టీఎన్ఎస్ఎఫ్ టిఎన్టియుసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ సభ్యులు అందరినీ సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు వెంకటరావు విజ్ఞప్తి చేశారు.



## ద్వారకా తిరుమలకు మేయర్ దంపతులు

### ఎర్ని దుర్గమాంబ ఉత్సవాల్లో పూజలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తోటగరువులో జరుగుతున్న ఎర్నిమాంబ ఉత్సవాల్లో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, శ్రీనివాస్ దంపతులు సోమవారం పూజలు నిర్వహించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ముగ్గురమ్మల మూలపుటమ్మ దుర్గమాంబ ఆశీస్సులతో విశాఖ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నామన్నారు. ఈ నెల 25నుంచి 28వరకు ఇక్కడ పండగ జరగనుంది. శనివారం పండగతో పాటు ఆదివారం చాటింపు, సోమవారం తొలేళ్లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం అమ్మవారి అనుపు మహెూత్సవం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా, భారీ ఊరేగింపు ఉంటుందన్నారు. మేయర్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ఒమ్మి శ్రీనివాస్, మొల్లి అప్పలరాజు, మొల్లి జగ్గారావు తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. ఇదిలా ఉంటే మేయర్ దంపతులు ద్వారకా తిరుమలకు పయణమయ్యారు. స్వామి దర్శనం అనంతరం విశాఖకు విచ్చేస్తారని మేయర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్న వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సింహాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా జనసేన పార్టీ విశాఖపట్నం జనసేన అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గారు సతీసమేతంగా దర్శించుకున్నారు. స్వామివారి ప్రత్యేక పూజ లో పాల్గొనీ , మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదంలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ లో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దలు వేణు, సునీల్, జగన్ పాల్గొన్నారు.

## త్రీస్టార్ వాకింగ్ క్లబ్ మాజీ కార్యదర్శి మూర్తి పట్నాయక్-నిర్మల దంపతులకు సన్మానం!




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ త్రీస్టార్ వాకింగ్ క్లబ్ మాజీ కార్యదర్శి పి.ఎన్.మూర్తి పట్నాయక్, ఆయన సతీమణి నిర్మల దంపతులను వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ ప్రస్తుత అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ తమ వాకింగ్ క్లబ్ ఆవిర్భావం నుంచి క్లబ్ అభివృద్ధికి పి.ఎన్.మూర్తి పట్నాయక్ చేసిన సేవలను కొనియాడారు. నార్త్ నియోజక వర్గ వైసిపి నాయకుడు గర్భాం హరిపట్నాయక్ మాట్లాడుతూ మూర్తి పట్నాయక్ యువకుని వలె ఉత్సాహంగా ఉంటూ పలు కార్యక్రమాలు చేస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.నూకరాజు, ప్రస్తుత కార్యదర్శి బలరాం, శిష్టకరణ సేవా సంఘం నాయకులు బాలివాడ హరిబాబు పట్నాయక్, జె.ఉమామహేశ్వరరావు పట్నాయక్, మాజీ ఎమ్మార్వో శివాజీ పట్నాయక్ తదితరులు హాజరై మూర్తి పట్నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు.

## శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగాభక్తులు మాలధారణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ భక్తాంజనేయ దేవస్థానం పరమేశ్వరి జంక్షన్ హనుమాన్ భక్తులు శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు పాలిమేర నాయుడు ఆధ్వర్యంలో 25 మంది అర్చక స్వాములు చాడా శేషు మాలధారణ చేశారు. తొమ్మిది రోజులపాటు ప్రతిరోజుఉదయం, సాయంత్రం, హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఆడారి లక్ష్మీనారాయణ సారధ్యంలో ఒక గంట పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మాల ధారణ చేసిన వారిలో బుద్ధ శివయ్య పాలిమేర పవన్ ,ఎస్ ప్రసాదు, జగపతి సాయి శ్యామ్ తదితరులు మాలధారణ ధరించారు.

## నేడు పరవాడలో స్వర్గీయ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను మంగళవారం పరవాడలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ టిడిపి అధ్యక్షులు పైల నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పరవాడ గ్రామంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు పెందుర్తి నియోజకవర్గం ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ,యువ నాయకులు గండి వంశీ నివాళులర్పించి కేక్ కటింగ్ చేయబడును. కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరుకావాలని నాయుడు కోరారు.

## అశోక్ గజపతి రాజుతో కొణతాల భేటీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ విజయనగరం లో పైడితల్లి అమ్మవారిని దర్శించుకుని అనంతరం పూసపాటి అశోక్ గజపతిరాజు ని కలిసి రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల పై సుదీర్ఘంగా చర్చించారు.. ఈ భేటీ లో లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కూడా పాల్గొన్నారు.

## కౌంటింగ్‌లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**విజయనగరం:** ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. కౌంటింగ్‌లో పాల్గొనే మైక్రో అబ్జర్వర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్ల విధులు, బాధ్యతలను వివరించారు. లెక్కింపు కేంద్రాల్లోని ప్రతీ టేబుల్ వద్దా మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత వీరిపై ఉందన్నారు. ఏమైనా తేడాలను గుర్తిస్తే వెంటనే పరిశీలకులు, రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, ఇతర లెక్కింపు సిబ్బంది ప్రతీ రౌండ్‌కు పోలైన ఓట్ల వివరాలను ఆర్‌ఓలకు అందజేస్తారని, ఇదే సమయంలో మైక్రో అబ్జర్వర్లు ఓట్ల వివరాలను అబ్జర్వర్లకు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. మొత్తం ప్రక్రియ అంతా సజావుగా, పారదర్శకంగా పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా అబ్జర్వర్లపై ఉందన్నారు. లెక్కింపు ప్రక్రియలో ప్రతీ దశా కీలకమేనని స్పష్టం చేశారు. కౌంటింగ్ సిబ్బందిని, ఏజెంట్లను కూడా గమనించాల్సిన బాధ్యత వీరిపై ఉందన్నారు. ఆర్‌ఓ టేబుల్ దగ్గర నియమితులయ్యే ఇద్దరు మైక్రో అబ్జర్వర్లపై, రౌండ్ వారీ ఓట్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయించాల్సిన బాధ్యత ఉందన్నారు. నిబంధనల మేరకు సజావుగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయడానికి మైక్రో అబ్జర్వర్లు కృషి చేయాలని కోరారు.

ట్రైనింగ్స్ నోడల్ అధికారి సుధాకరరావు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్ల విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మొత్తం కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. కౌంటింగ్‌లో తలెత్తే న్యాయపరమైన అంశాలు, కౌంటింగ్ కేంద్రం, దానిలో ఏర్పాటు చేసే టేబుళ్లు, ప్రతీ టేబుల్‌కు నియమితులయ్యే సిబ్బందీ, పోస్టల్ బ్యాలెట్ కవర్ల పరిశీలన, నిరాకరణ, లెక్కింపు, ఇవిఎంలలో ఓట్ల లెక్కింపు, ఆ తరువాత చేపట్టాల్సిన చర్యలు, తలెత్తే సమస్యలు, వాటి పరిష్కారం, ఫలితాల ప్రకటన, పూర్తి చేయాల్సిన పత్రాలు తదితర అంశాలను వివరించారు

శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఎన్నికల సెల్ సూపరిటెండెంట్ ప్రభాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జార్జ్ క్లబ్ లో యోగ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలకు ఎంత ప్రాధాన్యత ఉందో యోగాకి కూడా అంతటి ప్రాధాన్యత ఉందని నిరూపించి జూన్ 21న ఇంటర్నేషనల్ యోగ డే ప్రపంచవ్యాప్తంగా జరుపుకునేలా ప్రధాని నరేంద్ర మోడీ సూచించారని మాజీ మంత్రి, ప్రస్తుత జనసేన పార్టీ అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు జార్జ్ క్లబ్ భారత స్వాభిమాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణలో గల పతాంజలి యోగా ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో కూడా సంస్కృతి సాంప్రదాయాలతో పాటు యోగా కూడా ప్రతి విద్యార్థి కి జీవితంలో ఒక భాగంగా ఒక గంట కేటాయించి నేర్చుకునేలా నా వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. యోగ, ప్రాణాయామం ప్రతి ఒక్కరిలోనూ మానసిక ఒత్తిడిని తగ్గించి జ్ఞాపక శక్తిని పెంపొందిస్తుందని అన్నారు . ఈ మార్గాన్ని ఆచరించిన వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ప్రస్తుత బయట ఆహారం కలుషితంగా ఉంటుందని అవకాశం ఉన్నంత వరకు సాత్విక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. నేను కూడా ఇదే జీవనశైలి అవలంబిస్తున్నానన్నారు. మరో ముఖ్య అతిథి స్వామి రితిదేవ్ జి మాట్లాడుతూ భారత్ దేశం యొక్క సంస్కృతి సంప్రదాయాలు కాపాడటానికి పతంజలి హరిద్వార్ భారతీయ శిక్షా బోర్డు ద్వారా కృషి చేస్తుంది అన్నారు. అలాగే యోగ నేర్చుకున్న వారి మెదడు చాలా చురుకుగా పనిచేస్తుంది.

శిక్షణ పొందిన యోగా టీచర్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు అన్నారు. యోగా నేర్చుకునే వాళ్ళు చాలామంది ఉన్నారు నేర్పానికి యోగా శిక్షణ పొందిన టీచర్లు లేరు కాబట్టి యోగా శిక్షణ పొందితే జాబ్స్ ఉన్నాయి దీనిలో భాగంగానే అనకాపల్లి జార్జ్ క్లబ్ నందు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 100 మంది యోగ అసిస్టెంట్ యోగా టీచర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అతి తక్కువ ఖర్చుతో పతంజలి హరిద్వార్ ఆయుర్వేదిక్ మందులు తయారుచేసి ఎంతో మందిని రోగ విముక్తులను చేస్తుంది.

కరోనా తర్వాత అసిస్టెంట్ యోగా టీచర్ ట్రైనింగ్ అయిన జిల్లాలో అనకాపల్లి జిల్లా ప్రథమ స్థానం లో ఉంది. అలాగే ప్రతి ఒక్కరూ లక్ష్యం సాధించే వరకుపని చేయాలి.

ప్రాణం ఉన్నంతకాలం ప్రాణాయామం చేయాలి. అనంతరం కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యోగ సాధకులను అభినందించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో జార్జ్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి బి ఎస్ ఎం కె జోగి నాయడు, బుద్ధ కాశీ విశ్వనాథ్, వి చంద్రశేఖర్, కోడూరు ధాత్రి ఆయుర్వేదిక నిలయం డాక్టర్ సుందరరాజు పెరుమాళ్ళు, రాష్ట్ర కమిటీ పాట్రన్ రవి, బి ఎస్ టి రాష్ట్ర అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్,టి ఎస్ వి ప్రసాదరావు,పి వై ఎస్ రాష్ట్ర ఉపాద్యక్షలు టి. సాయి నాగేశ్వరావు, కిసాన్ సేవా సమితి ఉపాధ్యక్షులు కృష్ణ శ్రీ మహిళా పతంజలి రాష్ట్ర కమిటీ మెంబర్ అనకాపల్లి జిల్లా కమిటీ భీశెట్టి దొరమ్మ నాయుడు, జి మంగయ్య, సత్యనారాయణ, కాంగ్రేగుల చిన్న, కోలపర్తికన్నబాబు, పెంటకోట సుబ్రహ్మణ్యం, కొణతాల శివాజీ, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, ఆడారీ చిన వీరనాయుడు, కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి(మహిళాయోగా), అన్ని ప్రాంతాల యోగ సాధకులతో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఆశయం నెరవేరుతుంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పరిపాలనా దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి పార్టీ అధికారంలోకి వస్తుందని, పవన్ కళ్యాణ్ ఆశయ సాధన చంద్రబాబు ద్వారా కొద్ది రోజులలో నెరవేరుతుందని మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అభిప్రాయపడ్డారు. సోమవారం విజయనగరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం లోక్సత్తా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పవన్ కళ్యాణ్ బిజెపి, టిడిపి, జనసేన కూటమి కోసం చేసిన ప్రయత్నాలు సఫలీకృతమై, తొందరలో ఎన్డీఏ భాగస్వామ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్నారని అన్నారు. లోక్సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ఆశీర్వాదంతో రాష్ట్ర అధ్యక్షులు భీ శెట్టి బాబ్జి కూటమి పార్టీకి మద్దతుగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో అనేక సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యలపై కొంతకాలంగా తాను అనేక పోరాటాలు చేసినట్లు చెప్పారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్రంలో వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్రని, అక్షరాస్యత, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్రని, ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధించాలంటే ఇక్కడ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వ్యవసాయాధారమైన ఉత్తరాంధ్ర ప్రాంతంలో చిన్న కారు రైతులు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఎకరాకు నీరు అందించాలంటే ఇక్కడున్న ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గత ఐదేళ్లలో ఉత్తరాంధ్ర పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, వంశధార, నాగావళి, జంఝావతి, రామతీర్థసాగర్ తదితర ప్రాజెక్టులు వైకాపా పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఉత్తరాంధ్ర సృజన స్రవంతి ద్వారా ఎనిమిది లక్షల ఎకరాలకు ఉత్తరాంధ్ర జిల్లాలకు సాగునీరు అందుతుందని ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆశగాఎదురుచూశా రని,ఆనాటి ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుల నిర్మాణం కోసం 7200 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ముఖ్యమంత్రిగా వచ్చిన చంద్రబాబు 2000 కోట్ల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు.ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి ఆటంకం ఉండదని ఈ ప్రాంత ప్రజల భావించారని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి పూర్తి చేస్తారని ఆశపడ్డ ఈ ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కేవలం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసి ఉత్తరాంధ్ర ప్రజల ఆశలను అడియాసలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయాన తన తండ్రి ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న ఆలోచనలేని ముఖ్యమంత్రి పరిపాలించడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న దురదృష్టమని అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే చంద్రబాబు నాయుడు 72 శాతం పూర్తి చేశారని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2023 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని ఆశిస్తే, కనీసం ఈ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు వైపు కన్నెత్తి చూడకపోవడంతో గతంలో నిర్మించిన కాపర్ డ్యాం సైతం పాడైపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం కూడా ఈ ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఈ ప్రభుత్వం 3285 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించిందని, వాస్తవానికి 594 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రాజెక్టుల నిర్మాణానికి బడ్జెట్లో కేటాయింపులు చూపించారే తప్ప ఏ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో 200 టీఎంసీలు పైగా నీటి సామర్థ్యం ఉంటే కనీసం 100 టీఎంసీలు నీటిని కూడా వినియోగించుకోలేని స్థితిలో ఉన్నామని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 తో పోలిస్తే బడ్జెట్లో ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయింపు పెరగాల్సింది పోయి ఈ ప్రభుత్వం తగ్గించేసిందని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఒక్క ఏడాదిలో ప్రాజెక్టుల నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం ఐదేళ్లలో బడ్జెట్లో అతి తక్కువ కేటాయించిందని తెలిపారు. ఈ ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తుందని, రాష్ట్రంలో 60 నుంచి 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలు వ్యవసాయ ఆధారపడి జీవిస్తున్నారని, ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయం అధోగతిపాలై రైతులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో లోక్సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఐటిఐ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రం లేకపోవడం అన్యాయమని వెంటనే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఏ. గంగారాం అఖిల్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. సింహాచలం డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గల ఏ.ఓకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సింహాచలం అఖిల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐటిఐ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, సీతంపేట ప్రాంతాలలో గల ఐటిఐ చదువుతున్న విద్యార్థులు రాజం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్లిపరీక్షలు రాసే పరిస్థితి ఏర్పడుతుందని దాని వలన విద్యార్థులు ఆర్థికంగా మరియు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితుల్లో పార్వతీపురం కేంద్రంగా పరీక్ష కేంద్రాని ఏర్పాటు చేయాలని గతంలో డిఆర్వో కేశవనాయుడుకు అందించిన వినతిపత్రంకు స్పందించి డివిఈఓ కమిటీ ద్వారా జ్యోతి ఐటిఐ కళాశాలను సందర్శించి విచారణ చెప్పట్టి ఒక నిర్దిష్ట నీవేదికను రూపొందించారాని, దాని అనంతరం నుంచి పరీక్ష కేంద్రంపై ఎటువంటి ఛలనం లేకపోలేదని, ఇది చాలా దుర్మార్గమని వాపోయారు. ఈ విద్యాసంవత్సరంలో జులై చివరి వారంలో జరుగుతున్న పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల జ్యోతి ఐటిఐ ( ప్రైవేట్ ) కళాశాల యందు సుమారుగా 500 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేందుకు సరిపడు తరగతి గదులు, కంప్యూటర్లు, ల్యాబులు మరియు తదితర అన్ని రకాల సౌకర్యాలు కలవని విద్యార్థుల తరఫున ఎస్ఎఫ్ఐ భావిస్తుందని తెలిపారు. కావున తమరు పరిశీలించి విద్యార్థులకు అందుబాటులో పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల జ్యోతి ఐటిఐ ( ప్రైవేట్ ) కళాశాల యందు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి హర్ష, చైతన్య, సాయి, ముకేశ్, జగన్, సిద్దార్థ, వంశీ, వెంకీ, శ్రవణ్, అర్జున్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామిని దర్శించుకున్న సీ.ఎం రమేష్ దంపతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నంద్యాల జిల్లా శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో అనకాపల్లి కూటమి ఉమ్మడి భాజపా అభ్యర్థి సీ.ఎం రమేష్ కుటుంబసమేతపరంగా వచ్చి భ్రమరాంమ మల్లికార్జున స్వామి వారిని సోమవారం ఉదయం దర్శనం చేసుకుని స్వామి, అమ్మవార్ల ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఛత్రపతి మహరాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని కుటుంబ సభ్యులు తో సందర్శించారు.స్ఫూర్తి కేంద్రంలోని ధ్యానమందిరం, మ్యూజియం లను పరిశీలించి నిర్వహణ మరియు సదుపాయాలు గురుంచి సోమయాజులు నాగేశ్వరరావు ని అడిగి తెలుసుకున్నారు.వాటిని అద్భుతంగా నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని, అనకాపల్లి జిల్లా ప్రజలకు సేవ చేసే శక్తిని అదృష్టాన్ని ప్రసాదించాలని స్వామివారు అమ్మవార్లను కుటుంబ సమేతంగా వేడుకున్నాము అని తెలియజేసారు.కొన్ని రోజుల్లో వచ్చే ఫలితాలు మీద అత్యంత మెజారిటీ సాధిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

# సినిమా



## కల్కి అమెరికా రైట్స్ కోసం 50 కోట్లు?




కల్కి 2898 AD రోజురోజుకి ఉత్కంఠ రేపుతోంది! ఈ సైన్స్ ఫిక్షన్ డ్రామాలో ప్రభాస్ మరియు దీపికా పదుకొణె ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కూడా నటించారు. దర్శకుడు నాగ్ అశ్విన్ దీన్ని గ్రాండ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించడానికి చాలా కష్టపడుతున్నాడు. ఈ చిత్రం వచ్చే నెలలో విడుదలకు సిద్ధం అవుతుండగా ఉత్తర అమెరికా పంపిణీ హక్కులను ప్రత్యంగిరా సినిమాస్ AA క్రియేషన్స్ సంయుక్తంగా కొనుగోలు చేశాయని తెలుస్తోంది. రిఫండబుల్ అడ్వాన్స్ ప్రాతిపదికన డిస్ట్రిబ్యూటర్లు రూ. 50 కోట్లను చెల్లించారని తాజా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇది భారతీయ చలనచిత్రానికి అమెరికా రిలీజ్ పరంగా ఘనమైన ఒప్పందం. గతంలో ప్రత్యంగిరా సినిమాస్ ప్రభాస్ నటించిన సలార్ చిత్రాన్ని పంపిణీ చేసి లాభపడింది. అదే వ్యూహాన్ని కల్కి 2898 AD కోసం కూడా అనుసరించనుంది. ఇక అమెరికా నుంచి 50 కోట్లు రాబట్టడం అంటే ఆషామాషీ కాదు. మొదటి రోజు ప్రభాస్ నటించిన బాహుబలి 2కి వచ్చినట్టు పాజిటివ్ టాక్ రావాల్సి ఉంది. బాహుబలి2 చిత్రం మొదటి రోజు అమెరికాలో 30 కోట్లు(ప్రీమియర్లు డే వన్ వసూళ్లు కలుపుకుని) వసూలు చేయడం ఒక సంచలనం. రెండు రోజుల్లోనే 50 కోట్లు పైగా వసూలు చేసింది. అంతే స్పీడ్ గా ఇప్పుడు అమెరికా బాక్సాఫీస్ వద్ద కల్కి చిత్రం ఓపెనింగులను సాధించాల్సి ఉంటుంది. తెలుగు వెర్షన్ తో పాటు తమిళం, హిందీ వెర్షన్లకు దక్కే ఆదరణను బట్టి కూడా స్పీడ్ గా వసూళ్లు సాధించే వీలుంటుంది. కల్కి భారతదేశం సహా ఇతర ఏరియాల్లోను అద్భుత బిజినెస్ చేయడానికి ఇటీవలే విడుదల చేసిన బుజ్జి లుక్ సహకరిస్తోందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. జూన్ మొదటి వారంలో రానున్న ట్రైలర్ తో ఈ క్రేజ్ స్కైని టచ్ చేయడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ప్రభాస్ ఈ చిత్రంలో భైరవ పాత్రలో నటిస్తుండగా, అతడి సహాయకురాలిగా బుజ్జి- ది రోబోట్ సూపర్ కార్ కనిపించనుంది. కల్కి 2898 AD టైటిల్ అర్థాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్ గతంలో రివీల్ చేసారు. విష్ణువు చివరి అవతారం కల్కి. భవిష్యత్ లో కథ కొనసాగుతున్నా కానీ.. గతంతో ఉన్న అనుబంధం సినిమాలో రివీల్ అవుతుంది. ఇది సరైన టైటిల్ అని మేము అనుకున్నాం. భవిష్యత్ లో అధునాతన వాహనాలు ఎలా ఉంటాయో కూడా తెరపై ఆవిష్కరిస్తున్నాం అని తెలిపారు. ఈ సినిమా కోసం సూపర్ కార్ ని డిజైన్ చేయడానికి సుమారు 8 కోట్లు ఖర్చయిందని కూడా ఇటీవల కథనాలొచ్చాయి. దీనికోసం మహీంద్ర సంస్థ అధినేత ఆనంద్ మహీంద్రా తమ సహకారం అందించారు. అలాగే ఈ సినిమా కోసం ఉపయోగించిన ఆయుధాలను సొంతంగా తయారు చేయడం మరో ఆసక్తికర విషయం. మేము అందుబాటులో ఉన్న గన్ ప్రాప్‌ని అద్దెకు తీసుకునే కంటే.. రెండు లైట్లపై చప్పట్లు కొట్టి దానిని లేజర్ గన్ అని పిలవడానికి బదులుగా మొదటి నుండి ఆయుధాలను తయారు చేసామని నాగ అశ్విన్ తెలిపారు. ఆయుధాలు తయారు చేసే వారికి సహాయం చేయడానికి చాలా VFX చేసాం. అయితే మేము ఇంతకుముందు రిలీజ్ చేసిన టీజర్ పై అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నాం. మేం తయారు చేసిన ఆయుధాలు, కార్లు టీజర్‌లో కంటే తెరపై చాలా మెరుగ్గా కనిపిస్తాయని దర్శకుడు తెలిపారు. కల్కి 2898 AD ఎట్టకేలకు జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీ, తెలుగు, మలయాళం, కన్నడ, తమిళంలో విడుదల కానుంది.

## మరోసారి ఆ క్రేజీ కాంబినేషన్!



ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్ వావ్ అనిపిస్తుంటాయి. దర్శకుల కాంబో కంటే హీరో-హీరోయిన్ల కలయిక అన్నది మరింత క్రేజీగా ఉంటుంది. బాలయ్య తో నయనతార నటిస్తే ఎంత అందంగా ఉంటుందో? తల అజిత్ తో నయన్ నటించినా అంతే అందంగా ఉంటుంది. ఇలా హైప్ కొన్ని కాంబినేషన్లకే సాధ్యం. ఇప్పటికే అజిత్-నయనతార కలిసి బిల్లా..విశ్వాసం లాంటి చిత్రాల్లో అదిరిపోయే రేంజ్ లో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఆ ఇద్దరు తెరపై కనిపిస్తే అభిమానుల్లో క్రేజ్ మామూలుగా ఉండదు. కూతురు అగ్రనటిగా ఎదిగాక విడోవర్‌ని పెళ్లాడి! ఆన్ స్క్రీన్ పై ఇద్దరి కెమిస్ట్రీ ఎంతో బాగా వర్కౌట్ అవుతుంది. ఈ నేపథ్యంలో మరోసారి ఆ కాంబినేషన్ కలిపే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం అజిత్ కథానాయకుడిగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో గుడ్ బ్యాడ్ అగ్లీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతుంది. తెలుగు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ప్రస్తుతం సినిమా సెట్స్ లో ఉంది. అయితే ఇందులో హీరోయిన్ ఇంత వరకూ ఫైనల్ అవ్వలేదు. ఆ విషయంలో పవన్‌ని ఆపలేమన్న సుజీత్ అజిత్ కి జోడీగా ఏ హీరోయిన్ ని పరిశీలిస్తున్నట్లు కూడా ఎక్కడా ప్రచారంలోకి రాలేదు. దీంతో తొలిసారి నయనతారతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ పాత్రకి నయన్ అయితే పర్ఫెక్ట్ గా సూటవుతుందని దర్శకుడు ఇంకెవ్వర్నీ సంప్రదించకుండా నేరుగా నయన్ కే టచ్ లోకి వెళ్లినట్లు చిత్ర వర్గాల నుంచి వినిపిస్తోంది. నయన్ ఎంట్రీ గనుక ఖరారైతే ఇద్దర్నీ రానున్న ఐదవ సినిమా అవుతుంది. ముక్త ఏ2 సినిమాస్ కు ఫైన్.. కారణం ఇదే బిల్లా విశ్వాసం మంచి విజయం సాధించిన మిగిలిన రెండు సినిమాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఆ తర్వాత ఆ కాంబోలో మళ్లీ సినిమా రాలేదు. మళ్లీ ఇంత కాలానికి చేతులు కలిపే ప్రయత్నాలు జరుగుతోన్న నేపథ్యంలో అభిమానులు ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం నయనతార నటించిన టెస్ట్ రిలీజ్ కి రెడీగా ఉంది. మరో సినిమా డియర్ స్టూడెంట్ సెట్స్ లో ఉంది. అలాగే మమ్ముట్టి, కవిన్ రాజు సినిమాలు చర్చల్లో దశలో ఉన్నాయి.

## బికినీల బిజినెస్‌లో బంతాడేస్తున్న మిస్సు



చాలామంది కథానాయికలు ఫ్యాషన్ రంగంలో రాణిస్తున్నారు. సోనమ్ కపూర్, సమంత, నేహా శర్మ లాంటి భామలు ఇప్పటికే దుస్తుల వ్యాపారంలో ఉన్నారు. ఇక కత్రిన, నయనతార, సన్నీలియోన్, తాప్సీ లాంటి నటీమణులు సొంత బ్రాండ్ సౌందర్య ఉత్పత్తుల వ్యాపారంలో మునిగి తేల్తున్నారు. అయితే వీళ్లందరి కంటే భిన్నంగా ఈ బ్యూటీ ఈత దుస్తులు, బికినీల వ్యాపారంలోకి దిగింది. మా దుకాణంలో బికినీలు, స్విమ్ సూట్లు అమ్మబడును!! అంటూ బోర్డ్ పెట్టుకుంది. ఇంతకీ ఎవరీ అమ్మడు? అంటే.. వివరాల్లోకి వెళ్లాలి. ఇదంతా ఒక మాజీ మిస్సు కం నటి గురించే. మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్ పరిచయం అవసరం లేదు. మల్టీ ట్యాలెంటెడ్ బ్యూటీ మానుషి సినీరంగంలో అత్యంత అన్ లక్కీ గాళ్. నటించే అవకాశం రావడానికే తనకు కొన్నేళ్లు పట్టింది. ఆ తర్వాత రెండు మూడు సినిమాలు చేయడానికి కొన్నేళ్ల సమయం వృథా అయింది. కానీ తాను నటించిన సినిమాలన్నీ డిజాస్టర్లే కావడంతో ఎంతో డీలా పడిపోయింది. ఇక మానుషి ఫ్యాషన్ ప్రపంచంలో లాభ సాటి వ్యాపారాల వైపు దృష్టి సారిస్తోందని తెలిసింది. ఇప్పుడు ఒక వ్యవస్థాపకురాలిగా మారుతోంది. మాజీ మిస్ వరల్డ్ మానుషి ఈత దుస్తుల బ్రాండ్ 'ద్వీప్'ను ప్రారంభించింది. ఇటీవల ఇంటర్నెట్‌లో వేడెక్కించే బికినీ- స్విమ్ సూట్లతో కనిపించింది మానుషి. మనుషి చిల్లర్ ఆక్వా రెడ్ బికినిలో కనిపించి మతులు చెడగొట్టింది. ఇందులో హాల్టర్ నెక్ కోవ్ డబుల్-లేయర్ ట్రై బికినీ బాటమ్స్ తో మతిచెడగొట్టింది. తన బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తూనే ఒక చేతికి బ్రాస్‌లెట్ ధరించి కనిపించింది. రకరకాల రంగుల్లో ఉన్న బికినీలను మానుషి ధరించింది. తాజాగా మానుషి షేర్ చేసిన వీడియో క్లిప్ లో ఒక నియాన్ బికినీ.. రెడ్ హాట్ బికినీలో మతులు చెడగొట్టింది. మానుషి నిజానికి ఈ ఫోటోషూట్లో ఒక మోడల్‌ను తలపించింది. ఎత్తుగా కనిపించే హిప్ నడుముకి జత చేసిన రీఫ్ రఫ్ఫిల్ బికినీ టాప్.. పసుపు మోనోకిని ఫ్రంట్ ఎండ్ జిప్‌తో వెరీ స్పెషల్ గా కనిపించింది. ఈ బికినీలు, ఈత దుస్తుల ధరలు.. ఇతర ఉత్పత్తులైన ట్రావెల్ యాక్సెసరీస్, కో-ఆర్డు సెట, ప్యాంటు, మాక్సి డ్రెస్ వంటి వాటి ధరలు రూ .1099 నుండి రూ .11,999 వరకు ప్రారంభ ధరలు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ప్రస్తుతం దిశా పటానీ 'టెహ్రాన్' అనే చిత్రంలో నటిస్తోంది. ఇటీవల విడుదలైన 'బడే మియాన్ చోట్టే మియాన్'లో అలయ ఎఫ్, సోనాక్షి సిన్హాతో పాటు మానుషి ఒక కీలక పాత్రలో కనిపించింది. అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇందులో నటించారు. వరుణ్ తేజ్ - మానుషి చిల్లర్ జంటగా నటించిన ఆపరేషన్ వ్యాలెంటైన్ చక్కని విజయం అందుకున్న సంగతి తెలిసిందే.

## రెడ్ బికినీలో రష్మిక డీప్‌ఫేక్



ఇటీవలి కాలంలో పెరిగిన సాంకేతికత సెలబ్రిటీల కంటికి కునుకుపట్టనివ్వడం లేదు. డీప్ ఫేక్‌లు నటీమణులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రకరకాల అసభ్యకర ఫోటోలు, వీడియోలు అంతర్జాలంలో తమకు తెలియకుండానే వైరల్ అయిపోతున్నాయి. కొన్ని అశ్లీల వెబ్ సైట్లలోను స్టార్లను పోలిన ఫోటోలు వీడియోలు ప్రత్యక్షమవ్వడం కలకలం రేపుతోంది. అదంతా అటుంచితే ఇంతకుముందు అగ్ర కథానాయిక రష్మిక మందన్న డీప్ ఫేక్ ఫోటో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. దానిపై సెలబ్రిటీ ప్రపంచం సహా నెటిజనుల నుంచి రష్మికకు మద్దతు లభించింది. అలాంటి తప్పుడు విధానాలకు సాంకేతికత ఉపయోగించడం దురదృష్టమని అన్నారు. దీనిపై సైబర్ క్రైమ్ అధికారులు విచారణ సాగించి నిందితలను గుర్తించిన సంగతి తెలిసిందే. అయితే డీప్ ఫేక్ వ్యవహారం అక్కడితో ఆగిపోలేదు. ఆ తర్వాత కూడా పలువురు నటీమణులు దీనికి బాధితులుగా మారారు. అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు నిరంతరం ఆన్ లైన్‌లో ప్రత్యక్షమవ్వడం సమస్యాత్మకంగా మారింది. ఇదిలా ఉండగానే ఇప్పుడు మరోసారి రష్మిక డీప్ ఫేక్ భారిన పడింది. అందాల రష్మిక మందన్న రెడ్ బికినీలో ఒక జలపాతం వద్ద పోజులిచ్చినట్లు ఒక వీడియో ఫేస్‌బుక్, ఇన్ స్టా, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో షేర్ అవుతోంది. ఈ స్టోరీకి 45,000 కంటే ఎక్కువ లైక్ లు.. దాదాపు 300 షేర్లు కూడా ఉన్నాయి. అయితే ఆ వీడియో డీప్ ఫేక్. కొలంబియాలోని శాంటాందర్‌లో మోడల్ కం కంటెంట్ క్రియేటర్‌గా తనను తాను అభివర్ణించుకునే డానియెలా విల్లారియల్ ఇన్ స్టా ఖాతా నుండి క్లిప్‌ని వీరు సంగ్రహించి డీప్ ఫేక్‌ని సృష్టించారని తెలుస్తోంది. ఈ వీడియోలో లెక్క లేనన్ని లోపాలు తెలిసిపోతుండడంతో ఇది ఫేక్ అని తేలింది. విల్లారియల్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియో (ఇక్కడ ఆర్కైవ్ చేయబడింది) ప్రొఫైల్‌లో 19 ఏప్రిల్ 2024న అప్‌లోడ్ చేసారని తెలుస్తోంది. ఏప్రిల్‌లో సదరు మోడల్ ప్రొఫైల్‌లో అప్‌లోడ్ చేసిన అదే బికినీ ఫోటోలు అక్కడ ఉన్నాయి. నవంబర్ 2023లో రష్మిక మందన్న బ్లాక్ బాడీసూట్‌లో ఉన్న మరో డీప్‌ఫేక్ వీడియో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ఇది ఫిర్యాదు దాఖలైన 24 గంటల్లో ప్లాట్‌ఫారమ్‌ల నుండి అలాంటి వీడియోలను తొలగించాలని కోరుతూ సోషల్ మీడియా మధ్యవర్తులకు ఆదేశాన్ని జారీ చేయడానికి భారత ప్రభుత్వాన్ని ప్రేరేపించింది. ఈ ఘటన అనంతరం ఇలాంటి అనేక ఇతర వీడియోలను తొలగించారు.. కృత్రిమ మేధస్సును ఉపయోగించి రూపొందించబడిన డీప్‌ఫేక్ ఫోటోలు, వీడియోలను గుర్తించడానికి సాంకేతికత అందుబాటులో ఉంది. లాజికల్లీ ఫ్యాక్ట్స్ డాట్ కామ్ లో అలాగే ABP లైవ్ (మాకు అందిన సోర్స్) లో ప్రచురించిన కథనాల ఆధారంగా ఈ కథనం ప్రచురితమైంది. సభ్యత కోసం రష్మిక డీప్ ఫేక్ బికినీ ఫోటోను ఇక్కడ ప్రచురించడం లేదు.

## డబుల్ ఇస్మార్ట్.. నెవ్వర్ బిఫోర్ బ్యాంగ్



స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ లైగర్ డిజాస్టర్ తర్వాత చాలా లాంగ్ గ్యాప్ తీసుకొని రామ్ పోతినేనితో డబుల్ ఇస్మార్ట్ ని సెట్స్ పైకి తీసుకొని వెళ్లారు. ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా ఈ మూవీ ఉండబోతోంది. శంకర్ క్యారెక్టర్ మాత్రమే ఈ చిత్రంలో కొనసాగిస్తూ మిగిలిన స్టోరీ మొత్తం పూరి జగన్నాథ్ చేంజ్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్ లో పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ పోతినేని ది వారియర్, స్కంద సినిమాలతో వరుసగా రెండు డిజాస్టర్ లు చూశాడు. ఈ సినిమాలతో మాస్ హీరోగా సక్సెస్ కొట్టాలని చేసిన ప్రయత్నం వర్క్ అవుట్ కాలేదు. అయితే రామ్ కి ఇస్మార్ట్ శంకర్ మూవీతో పూరి జగన్నాథ్ ఫస్ట్ టైం మాస్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చారు. అందుకే మళ్ళీ అతన్నే నమ్ముకొని డబుల్ ఇస్మార్ట్ చేస్తున్నారు. భారీ బడ్జెట్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా టాలీవుడ్ కి పరిచయం అవుతున్నారు. పవర్ ఫుల్ మాఫియా డాన్ గా అతని పాత్ర ఉండబోతోంది. ఈ చిత్రంలో ఇంటర్వెల్ బ్యాంగ్ లో వచ్చే సీక్వెన్స్ నెవ్వర్ బిఫోర్ అనే విధంగా ఉంటుందంట. అస్సలు ఎక్స్ పెక్ట్ చేయని లెవల్ లో ఈ సీన్ ఉండబోతోందని సమాచారం. ఇందులోనే రామ్ లో రెండో క్యారెక్టర్ బయటకి రావడంతో పాటు, కావ్య థాపర్ తో లవ్ స్టోరీకి సంబంధించిన ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందంట. అలాగే ఫ్యామిలీ ఎమోషన్ హైలైట్ అయ్యేలా పూరి జగన్నాథ్ ఈ సీన్ ని డిజైన్ చేశారంట. సినిమా మొత్తానికి ఈ సీక్వెన్స్ హైలైట్ గా ఉండబోతోందంట. కచ్చితంగా పూరి జగన్నాథ్ ఫ్యాన్స్ తో పాటు రామ్ అభిమానులు కూడా ఈ సీక్వెన్స్ కి విజిల్స్ వేయడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. పాన్ ఇండియా రేంజ్ లో ఐదు భాషలలో ఈ డబుల్ ఇస్మార్ట్ మూవీ రిలీజ్ కానుంది. ఈ సినిమాతో బ్యాక్ టూ ఫామ్ అనిపించుకోవాలని పూరి జగన్నాథ్ గట్టిగానే ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. లైగర్ తో పోయిన ఇమేజ్ ని మళ్ళీ స్ట్రాంగ్ గా నిలబెట్టుకోవాలని కసిగా పని చేస్తున్నారు. రామ్ కి కూడా ఈ మూవీతో కచ్చితంగా హిట్ రావాలి. మరి వీరికి ప్రేక్షకులు ఎలాంటి రిజల్ట్ ఇస్తారనేది తెలియాలంటే రిలీజ్ వరకు వెయిట్ చేయాలి

# దేవాలయ వ్యవస్థను హిందువులందరూ కాపాడాలి

## భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ప్రతి హిందువు దేవాలయ వ్యవస్థను కాపాడాలని గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి పట్టణంలోని భవన వీధిలో గల శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాల మరియు గోశాలను ఆయన సందర్శించారు. ముందుగా వేద పాఠశాల నిర్వాహకులు స్వామీజీ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ప్రతిరోజు ప్రతి హిందువు తప్పకుండా దేవాలయ సందర్శన చేసుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. అలాగే మన పిల్లలకు మన దేవాలయ వ్యవస్థ గురించి మన హిందూ ధర్మం గురించి చిన్నప్పటినుండి చెప్పాలని తల్లిదండ్రులకు సూచించారు. అన్ని దేవాలయాల్లో హిందూ ప్రచార సంస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. మన హిందూ సమాజంలో అందరూ కలిసి ఉండేలా చేసేదే దేవాలయాలు అని అన్నారు. భారత దేశ పరిరక్షణ మరియు ధర్మస్థాపనకి శ్రీకృష్ణదేవరాయులు, ఝాన్సీ లక్ష్మీబాయి, చత్రపతి శివాజీ లాంటి మహానుభావులు వాళ్ల జీవితాన్ని పణంగా పెట్టి యుక్త వయసులోనే ఎన్నో యుద్ధాలు చేసి మన భారతదేశాన్ని మన దేవాలయ వ్యవస్థని హిందూ ధర్మాన్ని వారు కాపాడారు. మనమందరం అలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని మన హిందూ ధర్మాన్ని మన దేశ ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలను కాపాడి మన దేశ కీర్తిని దశదిశల వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గోమాత, తులసి మొక్కల విశిష్టత గురించి వివరించారు. ప్రతి గ్రామంలో ఉన్న ఆలయాల్లో తొలి పూజ గ్రామం కోసం చేయాలని అర్చకులకు సూచించారు. భారతదేశంలో 7 వేలకు పైగా కులాలు ఉన్నాయని సామాజిక అవసరాలను బట్టి కులాలు ఏర్పడ్డాయని మనమంతా హిందువులన్న విషయం మరిచిపోకూడదు అన్నారు. అలాగే మన కుటుంబ వ్యవస్థను రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో గాయత్రి సేవా ట్రస్ట్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఆచాళ్ళ వీర, కార్యదర్శి పెద్దింటి సూర్యనారాయణ మూర్తి, ఓలేటి సర్వేశ్వరరావు, భాగవతుల సాయికుమార్ శర్మ, ఎ .శ్రీనివాస్ శర్మ, మేక భగవాన్ శర్మ, బలరాం, వేద పాఠశాల వేద అధ్యాపకులు కులకర్ణి, స్మార్త అధ్యాపకులు ఆకొండి సాయి కుమార్ శర్మ, అబ్బరాజు కామేశ్వరరావు,బంగారు శెట్టి, మళ్ళ రాము, ఎల్లపు అయోధ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గురుదేవ్ శ్రీ రవి శంకర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో డైట్ కళాశాలలో హ్యాపినెస్ ప్రోగ్రాం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గురుదేవ్ శ్రీ రవి శంకర్ స్థాపించిన "ఆర్ట్ అఫ్ లివింగ్" తో వారం రోజుల పాటు ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. "హ్యాపినెస్ ప్రోగ్రాం ఫర్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ " అను ఈ కార్యక్రమం సోమవారం ప్రారంభించి శనివారం ఘనంగా ముగించారు. వారం రోజుల పాటు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది ఎటువంటి తారతమ్యం లేకుండా గురుదేవ్ రవి శంకర్ నిర్దేశించిన పద్దతి లో ప్రాణాయామం మరియు సుదర్శన క్రియ చేసి, ఈ ప్రక్రియను అనుభూతి చెందారు. ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించడానికి కావాల్సిన విధి విధానాలను వివిధ ప్రణాళికల ద్వారా ఆర్ట్ అఫ్ లివింగ్ ట్రైనర్లు రాఘవేంద్ర , హరీష్, పద్మ నేర్పించారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం తమ అదృష్టం గా భావిస్తున్నామని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ తెలియజేసారు. చివరి రోజు జరిగిన ముగింపు వేడుక సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ గురుదేవ్ శ్రీ రవి శంకర్ ఎల్లపుడు బోధించే సూత్రాలను గుర్తుచేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ గురుదేవ్ శ్రీ రవి శంకర్ ఎల్లపుడు వసుధైక కుటుంబం అనే నినాదంతో యావత్తు ప్రజానికానికి స్ఫూర్తి ని నింపుతున్నారు అని వివరిస్తూ ఈ కార్యక్రమంతో డైట్ కళాశాల నూతన అధ్యాయానికి నాంది పలికిందని తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వారా శ్వాస, ధ్యానం మరియు యోగాలో శిక్షణ ఇచ్చి ఒత్తిడిని జయించి సంతోషంగా ఉంటూ తమ చుట్టూ ఉన్నవారిని కూడా సంతోషంగా ఉండేలా ప్రోత్సహించే విధంగా తీర్చిదిద్దారని ప్లేస్మెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్ తెలియజేశారు. అధ్యాపక సిబ్బంది తమ అనుభవాలను అనుభూతులను సభాముఖం గా పంచుకున్నారు. ఆర్ట్ అఫ్ లివింగ్ ట్రైనర్లు రాఘవేంద్ర, హరీష్, పద్మలకు కళాశాల చైర్మన్ జ్ఞాపిక బహూకరించి శాలువాతో సన్మానించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో, వైస్ ప్రిన్సిపాల్ డా. కే. దుర్గ శ్యాం ప్రసాద్, డీన్ అకాడెమిక్స్ డా. కే. పార్వతి, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. ఈశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, మైత్రి మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిమాన్వితం సుత్తమ్మ తల్లి చరితం

## 27 నుండి 29 వరకు సుత్తమ్మ తల్లి జాతర మహోత్సవం





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం చిప్పాడ గ్రామం లో కొలువై ఉన్న 14 గ్రామాల (చిప్పాడ, చిట్టినగర్, ఆశిపాలెం, నమ్మివాని పాలెం, కొసనవానిపాలెం, జీరు పాలెం, నాగిరెడ్ల పాలెం, పాత పాలెం, పండువానిపాలెం, కర్నాపు దిబ్బ, పాత మూలకుద్దు, శ్రీరామ్ నగర్, కొత్తమూలకుద్దు, సిటీ నగర్ ) ఆరాధ్య దైవం సుత్తమ్మ తల్లి దివ్యచరితం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తెలియని వారు అంటూ ఎవ్వరూ ఉండరంటే అతిశయోక్తి కాదు. అటువంటి దివ్య మహిమగల సుత్తమ్మ తల్లి (రెండేళ్లకు ఒకసారి నిర్వహణ) జాతర సోమవారం తోలేళ్ళ ఉత్సవం తో ప్రారంభమై మంగళవారం రథోత్సవం, బుధవారం మిట్టమధ్యాహ్నం 12 గంటలకు అనుపు ఉత్సవం నిర్వహించబడును.

**చరిత్రకు తార్కాణం సుత్తమ్మ తల్లి :** విజయనగరం జిల్లా బొబ్బిలి నుండి వచ్చిన అమ్మవారు చిప్పాడ లో వెలసినట్లు చారిత్రిక ఆధారాలు ఉన్నాయని చిప్పాడ గ్రామస్తులు అంటున్నారు.

**బ్రిటిష్ వారిని ప్రభావితం చేసిన అనుపు ఉత్సవం :** భారత దేశాన్ని బ్రిటిష్ వారి పాలన సమయం లో అప్పటి రెవెన్యూ సిబ్బంది చిప్పాడ కేంద్రంగా శిస్తు వసూలు చేస్తుండేడి వారు. అయితే 1920 ప్రాంతంలో దేశంలో ప్రబలమైన సహాయ నిరా కరణ ఉద్యమంలో భాగంగా ఆ సమయంలో దేశంలో ఎక్కడ ప్రజలు శిస్తు కట్టక బ్రిటిష్ వారిని వ్యతిరేకిం చారు. అప్పుడే చిప్పాడ లో కూడా ప్రజలు ఎవ్వరూ శిస్తు కట్టక దూరం గా వెళ్లి పోయారు. అయితే ప్రజల సెంటి మెంట్‌ను గ్రహించిన బ్రిటిష్ పాలకులు ఆ సమయం లో ఓ మంగళవారం నాడు గ్రామస్తులు అందరూ చిప్పాడ చేరి అమ్మవారి అనుపు ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన బ్రిటిష్ సైనికులు అనుపు ఉత్సవం నిర్వహిస్తున్న ప్రజలను బంధీలుగా చేసి వారిని బొబ్బిలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనితో ప్రజలు అమ్మవారి అనుపు ఉత్సవం నిర్వహిం చలేకపోవడంతో పాటు అమ్మవారికి మొక్కుబడులు కూడా చెల్లించలేక పోయారు. దీనితో అమ్మవారి ఆగ్రహం చవిచూసిన బ్రిటిష్ అధికారులు చేసే దేమి లేక బందీలుగా ఉన్న ప్రజలను విడుదల చేసి వారిని చిప్పాడ గ్రామం లో బుధవారం సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల సమయంలో విడిచి పెట్టారు. దానితో సుత్తమ్మ తల్లి మహిమను గ్రహించిన14 గ్రామాల ప్రజలు బుధవారం మధ్యాహ్నం 12 గంటలకే అమ్మవారికి మొక్కుబడులు చెల్లించి అమ్మవారి అనుపు ఉత్సవంను ఘనం గా నిర్వహించారు. అది ఇప్పటికీ బుధవారం నాడే నిర్వహించడం ఆనాయితీగా మారింది.


**ఉద్యమానికి చిహ్నం దివిటీ ఉత్సవం :** ఆనాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయులందరు దేశ వ్యాప్తంగా ఉద్యమం చేస్తున్న సమయం లో చిప్పాడ లో 14 గ్రామాల ప్రజలందరూ కూడా ఏకమై అమ్మవారికి దివిటీల ఉత్సవం నిర్వహించారు. అదే నేడు అమ్మ వారి దేవర ఉత్సవం గా మారడం ఆ రోజు ప్రజలందరూ వారి వారి ప్రాంతాలనుండి దివిటీల తో బయలు దేరి అమ్మవారి గుడికి చేరుకొని అమ్మవారి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ గా మారింది.

**తొలి సంతానానికి అమ్మవారి పేర్లే :** చిప్పాడ సుత్తమ్మ తల్లి దేవాలయ పరిధి 14 గ్రామాలలో ప్రజలు ఇప్పటికీ తమ మొదటి సంతానం కు అమ్మవారి పేరు పెట్టడం వారికి అమ్మవారి పట్ల ఉన్న భక్తి కి నిదర్శనం. వారి పేర్లలో ఎక్కువగా సుత్తయ్య, సుత్తమ్మ, చిట్టెమ్మ, సుత్తి నాయుడు, చిట్టి బాబు తదితర పేర్లు ఉంటాయి.

**సైనికులకు నిలయం చిప్పాడ పరిసర గ్రామాలు :** రాష్ట్రం లో ఎక్కడ లేని విధం గా భీమిలి మండలం చిప్పాడ పరిసర 14 గ్రామాలలో దాదాపు ప్రతి ఇంటి నుండి ఓ సైనికుడు ఉన్నారంటే అది అతిశయోక్తి కాదు. అమ్మవారి మహిమలను ప్రత్యక్షం గా చూరగొన్న 14 గ్రామాల ప్రజలు బ్రిటిష్ పాలన కాలం లోనే దేశానికి సేవ చేయాలనే దృఢ సంకల్పం తో తమ పిల్లలను దేశ రక్షణ కోసం సైనికులుగా తయారు చేసారు. అది ఇప్పటికీ ఆ యా గ్రామాలలో కొనసాగుతుండడం విశేషం. అయితే ఆ సైనికులు తామ తమ ఇండ్లలో జరిగే శుభకార్యాలకు రాలేక పోయినప్పటికీ సుత్తమ్మ తల్లి జాతర అంటే ఒక నెల రోజుల పాటు శెలవు పెట్టి తమ గ్రామాలకు చేరుకొని సుత్తమ్మ తల్లి జాతర ఉత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తిరిగి దేశ రక్షణ కోసం తమ విధులకు హాజరు కావడం అమ్మవారి దివ్య మహిమకు నిదర్శనం. అందుకే ఆ యా గ్రామాలను సైనిక గ్రామాలు అనికూడా పిలవడం విశేషం.









VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
Office : 99487 49799. Arilova : 73825 85777 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676